
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
3rd ANNIVERSARY CELEBRATIONS


తిరుమల వెళ్తున్నారా..? శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 09 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 342/ పేజీలు : 8 / వెల : రూ.5/-



# త్వరలో బుల్లెట్ రైలు

- ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు యజ్ఞం చేస్తున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేలు, మెట్రోలు, ఎయిర్‌పోర్టులకు అనుగుణంగా రైళ్ల వేగం పెంచుతున్నాం
- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో స్థానికంగా పారిశ్రామికాభివృద్ధికి బీజం: ప్రధాని మోదీ
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా టెర్మినల్ జాతికి అంకితం
- చర్లపలి రైల్వే టెర్మినల్‌ను ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్:** దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కోసం యజ్ఞం జరుగుతోందని, బుల్లెట్ రైలు పరుగులు పెట్టే చారిత్రక రోజు దగ్గర్లోనే ఉందని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు అత్యధిక వేగంతో కూడిన రైళ్లను నడపడంతోపాటు ప్రయాణికుడికి తొలిస్టేషన్ నుంచి గమ్యస్థానం వరకు మరచిపోలేని ప్రయాణ అనుభూతిని మిగిల్చేలా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమయ్యేందుకు పునాదులు పడతాయన్నారు. జమ్మూ రైల్వే డివిజన్ ప్రారంభం, తూర్పు కోస్తా రైల్వే రాయగడ డివిజన్ భవన నిర్మాణానికి పునాదులు వేయడం, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో సోమవారం ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా, చర్లపల్లి టెర్మినల్ వేదికపై నుంచి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సోమన్న, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**వికసిత్ భారత్‌లో రైల్వేల అభివృద్ధి కీలకం...** ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... "వికసిత్ భారత్ సంకల్పంలో రైల్వేల ప్రగతి కీలకం. రైల్వేలో సదుపాయాలు, యాత్రికులకు సౌకర్యాలు, దేశంలోని అన్ని ప్రాంతాలకు రైల్వేతో అనుసంధానం, యువతకు ఉద్యోగాలు అనే నాలుగు అంశాలపై రైల్వేను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాన జమ్మూ, తూర్పున ఒడిశా, దక్షిణాన తెలంగాణలోని ఈ ప్రాజెక్టులతో ఆధునిక ప్రగతికి బాటలు పడ్డాయి. జమ్మూ డివిజన్ ద్వారా హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, లేహ్, లద్దాఖ్ ప్రాంతాల ప్రజలకు లాభం చేకూరుతుంది. ఒడిశాలోనూ రూ.70 వేల కోట్లతో రైల్వే ఆధునికీకరణ

..2లో..

## కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు..

# క్వాష్ పిటిషన్ కొట్టివేత!


### గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు..

- గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది
- ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు
- పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది
- దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది
- ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదు
- గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశాం
- రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను
- ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు
- కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు
- ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు
- పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదు

2లో



**హైదరాబాద్:** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల




## HMPV కేసులపై సర్కార్

# అప్రమత్తం..!!

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అలర్ట్..!
- తెలంగాణ సర్కార్ అప్రమత్తం..
- ఏపీలో వైద్య ఆరోగ్య శాఖ అలర్ట్..
- చైనాలో వైరస్ విజృంభణ..
- పాత వైరస్...సరికొత్త భయాలు...

HMPV వైరస్.. చాపకింద నీరులా... మనల్ని కబళించేందుకు చైనా నుంచి చాలా స్పీడ్‌గా వచ్చేసింది. ఒకటి రెండు మూడు నాలుగు..ఇలా లెక్కపెడుతున్నకొద్దీ పెరుగుతూ పోతున్నాయి కేసులు. నమోదైన కేసులన్నీ కేవలం చిన్నపిల్లలవే. 13ఏళ్ల పిల్లలపైనే తన ప్రతాపం చూపిస్తోంది. ప్రస్తుతం ఇండియాలో అధికారికంగా నాలుగు కేసులు నమోదయ్యాయి. అందులో ఇద్దరు డిశ్చార్జ్ కూడా అయ్యారు. అయినా చైనా వైరస్‌ను లైట్‌గా తీసుకునేదానికి లేదు. దాని ప్రభావానికి స్టాక్‌మార్కెట్లు పతాళానికి పడిపోయాయి. కాగా, ఆయా రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఇంతకూ మరోసారి కొవిడ్-19 రోజులు రానున్నాయా...? ఇండియాలో లాక్‌డౌన్ తప్పదా? దేశంలో HMPV వైరస్ కలకలం: బయటకు వెళితే మాస్క్

..2వ పేజీలో




## ఏపీలో ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- యాప్‌లో ఆర్డర్ చేస్తే.. ఇంటి వద్దకు ప్లంబర్, ఎలక్ట్రీషియన్..
- ఆన్‌లైన్ ద్వారా వర్క్ ఆర్డర్లు వచ్చేలా చూస్తూ గిరాకీ పెంచేందుకు యత్నిస్తోంది
- ఇంటివద్దకే వచ్చి సేవలు అందించేలా మెప్మా ఏర్పాట్లు చేస్తోంది

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, బ్యుటీషియన్లు వంటి పలు వృత్తిదారుల ఆదాయం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, బ్యుటీషియన్లు వంటి పలు వృత్తిదారుల ఆదాయం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఆన్‌లైన్ ద్వారా వర్క్ ఆర్డర్లు వచ్చేలా చూస్తూ గిరాకీ పెంచేందుకు యత్నిస్తోంది. ఇంట్లో ఎలక్ట్రానిక్ వస్తువు ఏదైనా పాడైనా, ఇంట్లో మరమ్మతులు చేయలన్నా వినియోగదారులు యాప్ ద్వారా ఆర్డర్ చేస్తే చాలు ఇంటివద్దకే వచ్చి సేవలు అందించేలా మెప్మా ఏర్పాట్లు చేస్తోంది.

## కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్



..2లో


## మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని...

# తీర్చిదిద్దుతాం..!!

### మోడల్ నియోజకవర్గంగా 'కుప్పం'

మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు.

- అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం
- ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు
- ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు
- వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ
- సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు
- ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం
- ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు సమస్యలను నమోదు చేయవచ్చు
- స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది
- ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు..
- సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి..
- ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు...



**కుప్పం:** మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. "ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం" అని చంద్రబాబు అన్నారు.

## కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు..

# క్వాష్ పిటిషన్ కొట్టివేత


**(మొదటిపేజి తరువాయి)** పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవా దులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని



న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్ధార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు.

## కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను... పరామర్శించిన అల్లు అర్జున్

**హైదరాబాద్:** సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స



పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను ఆయన పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

## రైల్వే ట్రాక్‌పై పసికందు..

**ఏడుపు విని సిబ్బంది పరుగులు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..**




అసలు వీళ్లు మనుషులేనా.. రానురానూ మానవత్వం కూడా మంట గలిసిపోతోంది.. కొందరయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ దారుణ ఘటన తెలంగాణలోని పెద్దపల్లిలో చోటు చేసుకుంది. పెద్దపల్లిలోని కూనారం గేటు సమీపంలో ట్రాక్ మధ్యలో రెండు నెలల వయస్సు ఉన్న మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్ళిపోయారు. రైల్వే సిబ్బందికి పసికందు ఏడుపు వినిపించడంతో.. పోలీసులకు సమాచారం అందించారు. రామగుండం రైల్వే సీఐ సురేష్ గౌడ్ తన సిబ్బందితో వచ్చి శిశువును ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి, చికిత్స అందించారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులకు రైల్వే పోలీసులు సమాచారం అందించి ఈ ఘటనపై దర్యాప్తు చేయిస్తున్నారు.

## ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం..

**ఏపీఈఆర్సీ ఛైర్మన్ ఠాగూర్ నేతృత్వంలో ఈఆర్సీ అధికారులు విజయవాడలోని "A" కన్వెన్షన్ సెంటర్‌లో ఈ రోజు, రేపు అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు.. మంగళవారం ఉదయం పదిన్నర నుంచి ఒంటి గంట వరకు ప్రత్యక్షంగా అభిప్రాయం సేకరించిన అధికారులు.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం నాలుగున్నరవరకూ వర్చువల్ విధానంలో అభిప్రాయాలు సేకరించారు.**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై %ూరాజు=జ% ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ప్రతిపాదనలపై



ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టింది ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి.. ఏపీఈఆర్సీ ఛైర్మన్ ఠాగూర్ నేతృత్వంలో ఈఆర్సీ అధికారులు విజయవాడలోని "%ూ%" కన్వెన్షన్ సెంటర్‌లో ఈ రోజు, రేపు అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు.. మంగళవారం ఉదయం పదిన్నర నుంచి ఒంటి గంట వరకు ప్రత్యక్షంగా అభిప్రాయం సేకరించిన అధికారులు.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం నాలుగున్నరవరకూ వర్చువల్ విధానంలో అభిప్రాయాలు సేకరించారు. ఈ నెల 10న కర్నూలులో ఇదే తీరులో విచారణ జరుగుతుందని తెలిపింది ఏపీఈఆర్సీ.. మరోవైపు విద్యుత్ రంగంపై ప్రభుత్వ తీరుని నిరసిస్తూ విజయవాడలో ఆందోళనకు దిగారు వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు%ొ% ఛార్జీలపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్నామంటున్న అధికారులు.. ప్రజల అభిప్రాయం మేరకు ఛార్జీలపై ఎప్పుడైనా నిర్ణయం తీసుకున్నారా..? అని ప్రశ్నించారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన నియంత్రణ మండలి..ప్రభుత్వం, పంపిణీ సంస్థల ప్రతిపాదనలను మాత్రమే ఆమోదిస్తోందని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో అక్రమాలు ఉన్నాయని ఆరోపించిన కూటమి పార్టీల నేతలు.. ఆ ఒప్పందాలనే ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు లెఫ్ట్‌పార్టీల నేతలు.. సెకీతో ఒప్పందాలు, స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# త్వరలో బుల్లెట్ రైలు

**(మొదటిపేజి తరువాయి)**

జరుగుతోంది. టెర్మినల్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్

**గంటకు 180 కి.మీ. వేగంతో...** దేశంలో ఇప్పటికే 50 రూట్లలో వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. ఇటీవల వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్‌రన్‌లో గంటకు 180 కి.మీ. వేగంతో దూసుకెళ్లడం చాలా సంతోషంగా కలిగింది. ఇది కేవలం ఆరంభం. తొలి బుల్లెట్ రైలు పరుగులు తీసేరోజు ఎంతో దూరంలో లేదు. ప్రయాణికులకు చక్కటి అనుభూతిని కల్పించే లక్ష్యంతో 1,300 అమృత్ స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. గత పదేళ్లలో రైల్వే కనెక్టివిటీ పెరిగింది. కొత్తగా 30 వేల కి.మీ. రైలుమార్గం వేశాం. వేల సంఖ్యలో ఆర్‌వోబీలను, ఆర్‌యూబీలను నిర్మిస్తున్నాం. విద్యుదీకరణలో నూరు శాతానికి దగ్గర్లో ఉన్నాం. కవచ్ ద్వారా రైలు ప్రమాదాలు తగ్గిస్తున్నాం. సరకు రవాణాకు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ నిర్మిస్తున్నాం. దీనివల్ల సాధారణ రైల్వే ట్రాక్‌లపై ఒత్తిడి తగ్గి, హైస్పీడ్ రైళ్లను నడిపించే అవకాశాలు పెరుగుతాయి. రైల్వే ద్వారా మేకిన్ ఇండియాను ప్రోత్సహిస్తున్నాం.

**'చర్లపల్లి'లో అవసరాలన్నింటికీ సూర్యశక్తి...** చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడలపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక్కడ ఆధునిక ప్లాట్‌ఫాం, లిఫ్ట్, ఎస్కలేటర్‌లు ఉన్నాయి. ఈ స్టేషన్ విద్యుత్తు అంతా సూర్యశక్తి నుంచే వస్తుంది. ఓఆర్‌ఆర్‌కు దగ్గరగా ఉండటంతో ఇక్కడ మరింత అభివృద్ధి జరుగుతుంది.

**ఆకట్టుకుంటున్న టెర్మినల్ లోపలి భాగం**

**1000 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ ...** దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలను, మెట్రో నెట్‌వర్క్‌లను వేగంగా పెంచుతున్నాం. పదేళ్ల క్రితం నాలుగు నగరాల్లోనే ఉన్న మెట్రోరైలు సేవలు ఇప్పుడు 21 నగరాలకు విస్తరించాయి. వాటి నెట్‌వర్క్ మొత్తం 1000 కి.మీ.లకు చేరింది. ఎయిర్‌పోర్టుల్లోనూ అత్యుత్తమ సేవలు లభిస్తున్నాయి. దేశంలో 2014లో 74 ఎయిర్‌పోర్టులు ఉంటే.. ఇప్పుడు 150కి చేరాయి" అని వివరించారు.

**రైల్వే ప్రగతితో ప్రజల జీవితాల్లో వెలుగులు: గవర్నర్**

రైల్వే అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల పారిశ్రామికీకరణ జరిగి... సాధికారత సాధ్యమవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ... "ప్రయాణ సమయం తగ్గించడం, ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరతలో రైల్వేలు ముందున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు ప్రారంభించారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు సైతం రైల్వే మార్గాలను విస్తరించాలి. చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు అభినందనలు" అని అన్నారు.

**ప్రయాణికులు సేదదీరడానికి ఏర్పాటు చేసిన స్లీపింగ్ క్యూబ్‌లు**

**చర్లపల్లికి అప్రోచ్ రోడ్డు నిర్మించాలి: కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్:** భారతీయ రైల్వే రూ.413 కోట్లతో నిర్మించిన చర్లపల్లి టెర్మినల్... ముున్ముందు వస్తు రవాణాలో కీలకంగా మారుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వం ఆర్ఆర్ఆర్‌కు రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో 346 కి.మీ. కొత్త రైల్వేలైన్లను వేగంగా వినియోగంలోకి తీసుకువచ్చింది. చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు అప్రోచ్‌రోడ్డును నిర్మించాలని గతంలో భారాస ప్రభుత్వానికి ఉత్తరాలు రాసినా స్పందించలేదు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి స్థలం ఇవ్వాలని కోరినా పట్టించుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి తీసుకుని నిర్మించాం. ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు ఒప్పందం మేరకు రూ.1000 కోట్లను ఇవ్వలేదు. కేంద్రాన్ని ఒప్పించి రెండోదశను ప్రారంభించాం. రెండోదశ ఎంఎంటీఎస్ రైలు ఘట్‌కేసర్‌కు ఇదే టెర్మినల్ మీదుగా వెళు_ంది. యాదగిరిగుట్ట వరకు రైలును పొడిగిస్తాం. కొమురవల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం రైల్వేస్టేషన్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో 3వేల మందికి ప్రత్యక్షంగా, వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సికింద్రాబాద్ నుంచి ముంబయికి వందేభారత్ స్లీపర్ రైలును వేసే ప్రయత్నాలు చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు అప్రోచ్‌రోడ్డు పూర్తి చేయాలి" అని కోరారు.

**తెలంగాణలో రైల్వే అభివృద్ధికి రూ.32 వేల కోట్లు: సంజయ్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి రూ.32 వేల కోట్లు ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో 40 స్టేషన్లను రూ.2వేల కోట్లతో ఆధునికీకరిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ ప్రగతికి కేంద్రం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ వివరించారు.

**అప్రోచ్ రోడ్డుకు కేంద్రమూ నిధులివ్వాలి: శ్రీధర్‌బాబు**

చర్లపల్లి టెర్మినల్‌కు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వమూ నిధులివ్వాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. వాటికి రాష్ట్ర వాటా కలిపి రోడ్డును వేస్తామన్నారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ... "కర్ణాటకలో రూ.350 కోట్లతో నిర్మించిన విశ్వేశ్వరయ్య టెర్మినల్ అప్రోచ్ రోడ్డుకు నిధులు అడిగారు. అక్కడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. ఆర్‌వోబీ, ఆర్‌యూబీలకు చెరి సగం నిధులు భరించాల్సి ఉన్నా... కొన్నిచోట్ల మేం 100% నిధులను ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ, కర్ణాటకలకు చెప్పేది ఒక్కటే. అప్రోచ్ రోడ్ల నిర్మాణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే" అని స్పష్టం చేశారు.

## HMPV కేసులపై సర్కార్ అప్రమత్తం..

**(మొదటిపేజి తరువాయి)** పెట్టుకోవాలి. ఎవరినైనా టచ్ చేస్తే శానిటైజర్ రాసుకోవాలి. మనిషిని చూసి మనిషి భయపడుతూ బతికిన కాలం అది. కలి కాలం కంటే ఘోరమైన కరోనా కాలం. ఆ కరోనా కాలాన్ని గుర్తుస్తూ ప్రజల్ని హడలెత్తిస్తోంది HMPV వైరస్ అలియాస్ హ్యూమన్ మెటానిమో వైరస్. నిన్నటిదాకా చైనాను వణికించిన HMPV వైరస్ ఇప్పుడు ఇండియాలో అడుగు పెడుతూనే విజృంభించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 4 HMPV వైరస్ కేసులు నమోదైనట్టుగా తెలిసింది. ఇందులో రెండు కర్ణాటక రాజధాని బెంగళూరులో, మరో కేసును గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గుర్తించారు. కోల్‌కతాలో ఐదు నెలల చిన్నారికి.. HMPV పాటిజివ్‌గా తేలింది. బెంగళూరులో 3, 8 నెలల వయసు కలిగిన ఇద్దరు చిన్నారులకు ఈ హెచ్ఎంపీవీ వైరస్ పాజిటివ్‌గా తేలగా.. అహ్మదాబాద్‌లో 2 నెలల చిన్నారికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. కర్ణాటకలో పెరుగుతున్న వైరస్ కేసుల నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని ప్రజలకు సూచించింది కర్నాటక ప్రభుత్వం.

**తెలంగాణ సర్కార్ అప్రమత్తం..** HMPV వైరస్ వ్యాప్తిపై తెలంగాణ సర్కార్ అప్రమత్తమైంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ. ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్కార్ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణలో హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) కేసులేవీ నమోదు కాలేదు. రాష్ట్రంలో ప్రబలంగా ఉన్న శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల డేటాను ఆరోగ్య శాఖ విశ్లేషించింది. తెలంగాణలో ఈ తరహా కేసులు ఎక్కడా లేవని ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ రవీందర్‌నాయక్ ప్రకటన విడుదల చేశారు.

**ఏపీలో వైద్య ఆరోగ్య శాఖ అలర్ట్..** ఇక HMPV వైరస్ వ్యాప్తిపై అటు, ఏపీ సర్కార్ కూడా అప్రమత్తమైంది. అధికారులతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీకి కొత్తగా వచ్చే వాళ్లపై దృష్టి పెట్టాలని, అనుమానం ఉంటే వైద్య పరీక్షలు జరపాలని అధికారులను ఆదేశించారు ఏపీ సీఎం చంద్రబాబు. ప్రతి ఆస్పత్రిలో ముందుగానే 20 బెడ్స్ ఐసోలేట్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్టుగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**చైనాలో వైరస్ విజృంభణ..** చైనాలో మాత్రం HMPV వైరస్ కేసులు విజృంభిస్తున్నాయి. కేసుల వేగం నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ క్రమంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశమైంది. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతానికి భారత్‌లో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సమావేశంలో నిపుణులు తెలిపారు. చైనాలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు నిపుణులు తెలిపారు. %ఔనూ% కూడా చైనాలో పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు తెలిపింది. చలికాలంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్ ఫ్లూయెంజా, RSV, HMPV వంటి వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జాయింట్ మానిటరింగ్ గ్రూప్ తెలిపింది. భారత్‌లో HMPV వైరస్ గురించి అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు చోట్ల RSI, HMPV వంటి పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒక వేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

**పాత వైరస్...సరికొత్త భయాలు...** HMPV వైరస్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ఈ వైరస్ కొత్తది కాదని, 2001 లోనే దీన్ని గుర్తించారన్నారు. పొరుగుదేశాల్లో ముఖ్యంగా చైనాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామన్నారు కేంద్ర మంత్రి. HMPV వైరస్‌పై అప్రమత్తంగా ఉన్నామని చెప్పారు.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ, ICMR, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి పరిస్థితిని సమీక్షిస్తున్నామని చెప్పారు. చైనాలో పరిణామాలను గమనిస్తున్నామని త్వరలో WHO రిపోర్ట్ వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## తిరుమల వెళ్తున్నారా..? శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ..

**దర్శనానికి ఎంత సమయం పడుతుందంటే..**

**ఇదిలా ఉంటే, తిరుమల వైకుంఠ ద్వార దర్శనం జనవరి10 వ తేదీ నుంచి మొదలుకానుంది. 19వ తేదీ వరకు కొనసాగనుంది. దీంతో తిరుమలలో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ.**


ఆధ్యాత్మిక దివ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. అసలే శీతాకాలం..పైగా గత నాలుగైదు రోజులుగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.



అయినప్పటికీ శ్రీవారిని దర్శనం కోసం వచ్చే భక్తుల రద్దీ మాత్రం ఎక్కువగానే ఉంటోంది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. శ్రీవారి సర్వ దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. 16 కంపార్ట్‌మెంట్లలో స్వామి వారి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు దాదాపుగా 4 గంటల సమయం పడుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు లడ్డూ తయారీ కేంద్రాల వద్ద, అన్న ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని టీటీడీ అధికారులు వెల్లడించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.20 కోట్లు ఉన్నట్టుగా అధికారులు వెల్లడించారు. జనవరి 6 సోమవారం రోజున 54 వేల180 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 17 వేల 689 మంది తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, తిరుమల వైకుంఠ ద్వార దర్శనం జనవరి10 వ తేదీ నుంచి మొదలుకానుంది. 19వ తేదీ వరకు కొనసాగనుంది. దీంతో తిరుమలలో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ.

## హైవేపై పోలీసులను చూసి పరుగులు పెట్టిన కారు.. ఛేజ్ చేసి పట్టుకోగా..

విజయవాడ.. హైదరాబాద్ హైవే.. వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంది.. వేలాది వాహనాలు వస్తున్నాయి.. పోతున్నాయి.. అయితే.. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఓ కారు రయ్యిరయ్యిన




దూసుకువస్తోంది.. ఈ క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చింది. ఆపేందుకు ప్రయత్నించారు.. కానీ.. కారు మాత్రం ఆగలేదు.. అదే స్పీడుతో డ్రైవర్ వెనుకకు తిప్పడంతో పోలీసుల అనుమానం మరింత పెరిగింది.. కారు ఆగకుండా దూసుకెళుతుండటంతో పోలీసులు.. కూడా తమ వాహనాలతో వెంబడించారు.. చివరకు కారు ఓ ఊరిలోకి ప్రవేశించింది.. దానిలో ఉన్న వ్యక్తులు.. నివాస ప్రాంతాల్లో కారును వదిలేసి పారిపోయారు.. కారు దగ్గరకు వెళ్లిన పోలీసులు.. దానిలో ఏముందా అని చెక్ చేశారు.. డిక్కిని ఓపెన్ చేసి ఒక్కసారిగా షాకయ్యారు.. కారులోంచి భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ షాకింగ్ ఘటన NTR జిల్లా జగ్గయ్యపేట పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. విజయవాడ హైదరాబాద్ హైవే పై కారులో గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో ఎన్టీఆర్ జిల్లా గౌరవరం వద్ద నందిగామ ఏసీపీ తిలక్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ప్రారంభించారు.. ఈ క్రమంలో పోలీసులను చూసి కారు డ్రైవర్ ఆకస్మాత్తుగా కారును ఆపాడు.. అనంతరం గౌరవరం గ్రామంలోకి కారును తిప్పి డ్రైవర్ తప్పించుకోబోయాడు.. దీంతో పోలీసులు ఛేజ్ చేసి కారును పట్టుకున్నారు.. ఈ క్రమంలో కారు వదిలి దుండగులు పరారయ్యారు.

# ఉచితంగా బ్రోమోడైలిన్ పంపిణీ

**కొడవలూరు జనవరి07 సూర్య న్యూస్** రైతులు ఉచితముగా బ్రోమోడైలిన్ మందును మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పంపిణీ చేయడం జరిగింది. కొడవలూరు మండలంలోని బ్రహ్మారెడ్డి పాలెం కొత్త ఒంగోలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు ఊరిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం క్రింద డెమో ఏర్పాటు చేసి రైతులందరికీ ఉచితంగా బ్రోమోడైలిన్ మందును పంపిణీ చేశారు. రైతులందరూ ఊరిలో పొట్ట దశలో కచ్చితంగా పొటాసు ఎరువు ఎకరానికి 15 నుంచి 20 కేజీలు వాడుకోవాలని తెలియజేశారు. ఫోటాస్ ఎరువు పడటం వల్ల గింజ గట్టి పడటమే కాకుండా మంచి నాణ్యమైన గింజలు ఏర్పడతాయని చెప్పారు. ప్రతి ఒక్క రైతు కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి వీలవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ జి మౌర్య ,సిహెచ్ .వంశీకృష్ణ, రైతు కోడూరు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




### ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా

# చర్యలు చేపట్టాలి

**తాడేపల్లిగూడెం బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్టీసి విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాడేపల్లిగూడెం డిపోను ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ ఆవరణలో ఉన్న వివిధ స్టాళ్లను, సైకిల్ స్టాండ్ లను ఆయన పరిశీలించారు. వ్యాపార స్తులందరూ ఎం ఆర్ పి రేట్లకే, ప్రయాణికులకు విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలను డిపో మేనేజర్ మూర్తిని, అసిస్టెంట్ మేనేజర్ సుధారాణిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎల్లప్పుడూ మంచినీళ్లు అందుబాటులో ఉండాలని, బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు మరింత పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు, ఉద్యోగులకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలన్నారు. అనంతరం డిపో గ్యారేజీనీ, పార్శిల్ , కొరియర్ రవాణా కార్యాలయాన్ని, డిపో మేనేజర్ కార్యాలయాన్ని పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా బస్టాండ్ డిపో ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా నిర్వహించారు.జోనల్ చైర్మన్ వెంట ఏలూరు డిపో మేనేజర్ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, ఎన్ ఎం యు ఏ ప్రెసిడెంట్ ఎంఎస్ బాబు, ఎన్ఎంయుజె సెక్రటరీ ఏ రవికుమార్, ఈ యు ప్రెసిడెంట్ చోడగిరి రమణ, యూనియన్ లీడర్లు, జి.మాధవరావు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# నేడు సర్వసభ్య సమావేశం

**విడవలూరు జనవరి 07 సూర్య న్యూస్** విడవలూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుపుతున్నట్లు ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శిలు తప్పకుండా హాజరుకావాలని ఆమె కోరారు.

## శ్రీతూర్పు వీరాంజనేయ స్వామి... ఆలయ ప్రాంగణంలో పరిశుద్ధ పనులు



**పులివెందుల జనవరి 07 సూర్య న్యూస్:** పులివెందులలోని శ్రీ తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయంలో డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ సహకారంతో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం లోని ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు , మందు పిచికారి చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది .ఈ ఆలయ సేవా కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్, కన్వీనర్ మేడం దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ, శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి లో తల్లి కూతురు దారుణ హత్య




**తొండూరు జనవరి 07 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం తుమ్మలపల్లి లో సోమవారం అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది స్థానికుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మి(37)స0" కూతురు గంగోత్రి(14)స0" లను గొంతు కోసి హతమార్చినట్లు సమాచారం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎస్సీ కుల గణనలో జరుగుతున్న లోపాలను సరిచేయాలి


**జిల్లా కలెక్టర్,జి.లక్ష్మీ షా కి వినతి పత్రాన్ని అందజేసిన MRPS ప్రతి నిధులు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు రాజీవ్ రంజన్ మిశ్రా చైర్మన్గా, ఏకసభ్య కమిషన్ నియమించడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్సీ కేటగిరి కుల గణన ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో జరుగుతుంది. ప్రతి జిల్లాలో కొన్ని సచివాలయాల్లో మాదిగల జనాభా శాతాన్ని తగ్గించి చూపే కోణంలో జరుగుతున్న కొన్ని లోపాలను మందకృష్ణ మాదిగ గుర్తించి 4న, గుంటూరులో రాజీవ్ రంజన్ మిశ్రా దృష్టికి ఆధారాలతో సహా తీసుకువెళ్లడం జరిగింది. 1.70 సంవత్సరాలు పైగా హిందూ మాదిగలుగా ఉన్న వారిని ఒక్కసారిగా క్రిస్టియన్ మాదిగలుగామార్చి రాశారు. మాదిగల పక్కన రిలీజియన్ ఏమీ మెన్షన్ చేయకుండా ఖాళీగా ఉంచారు. కొన్ని తరాలుగా ఉన్న మాదిగ ఇంటిపేర్లు ఇతర కులస్తులు వారి ఇంటి పేరుగా చూపించి మాదిగ జనాభాని కూడా వారి జనాభాగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కుల గణనకు వచ్చిన అధికారులు పనుల రీత్యా ఇంటి వద్ద లేని వారిని రిపోర్టులో చేర్చలేదు. రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచిన నాటి నుండి ఈనాటి వరకు ఉమ్మడిగా రిజర్వేషన్లు ఉండటం వలన మాదిగ , మాదిగ ఉపకులాలు ఎంతో నష్టపోయాయి. లి30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ గారులి చేసిన పోరాటం వలన వర్గీకరణ సాధించుకున్నాం. అయినప్పటికీ మా వాటా, మాకు దక్కకుండా మా జనాభా శాతాన్ని తగ్గించి చూపే విధంగా జరుగుతున్న లోపాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా దృష్టికి మందకృష్ణ మాదిగ నాయకత్వం %వీ౯ూ% ప్రతినిధి బృందం తీసుకెళ్లడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకొని లోపాలను సరిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి మంద వెంకటేశ్వరరావు మాదిగ ( %మీ౯ూ% జాతీయ నాయకులు), కోట దానియేలు మాదిగ ( %మీ౯ూ% రాష్ట్ర నాయకులు), లింగాల నర్సింహులు మాదిగ ( %మీ౯ూ% ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి) , కాంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, దేవులూరి టోని మాదిగ, నూక పోగు ఏసు మాదిగ, మామిడి రాంబాబు మాదిగ ,ఇసుకపల్లి చంటి మాదిగ , కటికల సైదులు మాదిగ, జనార్ధన్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా సింగనపల్లి పెసా కమిటీ ఎన్నికలు

**పెసా కమిటీ ఉపాధ్యక్షులుగా : బోరగం శివాజీ**

**పోలవరం జనవరి 07 సూర్య న్యూస్ :** మండలంలోని సింగనపల్లి గ్రామంలో మంగళవారం పెసా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు అగ్రికల్చర్ ఏ,వో రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని చెప్పారు. కొత్తగా ఎన్నికైన పెసా కమిటీ ఉపాధ్యక్షుల,కార్యదర్శుల పదవీకాలం ఐదేళ్లపాటు ఉంటుందని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన పెసా కమిటీ కు గ్రామ సర్పంచ్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని అన్నారు.

### 42 వ డివిజన్ స్వామినగర్ రాకపోకలకు

## పక్కా వంతెన నిర్మించాలి:సిపిఎం డిమాండ్

**నగర పాలక సంస్థ కమిషనర్ వారు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**

**కాకినాడ బ్యూరో జనవరి 07సూర్య న్యూస్** కాకినాడ నగర పాలక సంస్థ 42 వ డివిజన్ స్వామినగర్ పరిసర ప్రజల రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ స్వామినగర్ ప్రాంతం 2015 లో కాకినాడ నగర పాలక సంస్థ లో విలీన మైందన్నారు. నగరానికి స్వామినగర ప్రాంతానికి తూరల వంతెన నిర్మించి చాలా కాలమైందన్నారు. గతంలో వంతెన ఐరన్ గ్రిల్ పాడైనప్పుడు ఇంద్రపాలెం మన ఊరు మన బాధ్యత సంస్థ వారు రిపేరు చేయించారని తెలిపారు. ప్రస్తుతం వంతెన రిపేర్ వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. స్వామినగర్ నుండి విద్యార్థులు కాకినాడ లో చదువుకుంటారని స్వామినగర్ పరిసర ప్రాంతాలు కూడా ఇటీవల అభివృద్ధి చెందడం వల్ల వంతెన పై ట్రాఫిక్ పెరిగిందన్నారు. వంతెన రిపేర్ వల్ల ట్రాఫిక్ కి అంతరాయం జరుగుతుందని ప్రమాదకరంగా కూడా ఉందన్నారు. అదేవిధంగా వంతెనకు ఇరువైపులా అపారిశుధ్యం తాండవిస్తుందన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ వారు స్పందించి యుద్ధప్రాతిపదికన స్వామినగర్ ప్రాంతానికి పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వీరబాబు ఒక ప్రకటన లో కోరారు.




### నాలుగేళ్లుగా నిరాశ్రయమైన సంజయ్ నగర్ బాధితులకు

## ఉపాధిఆశ్రయం కల్పించాలి

**ప్రభుత్వ అధినేతలకు పౌర సంక్షేమసంఘం లేఖ**


**కాకినాడ బ్యూరో జనవరి 07సూర్య న్యూస్ :** కాకినాడ సంజయ్ నగర్ జంక్షన్ ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన 30ఏళ్ల క్రిందట 104 అడుగుల రోడ్డుగా వున్న అక్కడి రహదారి ప్రక్కన అప్పటి ఎమ్మెల్యే మత్స్యశాఖ మంత్రి మల్లాడిస్వామి 8మంది బహుజనులకు ఉపాధి చూపించారు. 10అడుగుల లోతట్టు భూమిని అనేక ఏళ్లుగా ఎత్తు చేసుకుని సెలూన్ టైలరింగ్ సైకిల్ రిపేర్ పాలు టిఫిన్ పాన్ షాప్ లను మున్సిపల్ అనుమతితో బడ్డీలు పెట్టించారు. టి ఎస్ నంబర్ 1966 /39.6 చదరపు అడుగుల్లో బ్లాక్ నంబర్ 44 గా వార్డు నంబర్ 2గా సూర్యారావుపేట కు చెందిన పర్లోపేటగా అక్కడి మిగులు 200గజాల స్థలంతో కలుపుకుని 380 అడుగుల పైమేరకు వుండగా అది బడ్డీలు నిలుపుకున్న వారిది కాదని ఇతరులకు చెందిన కొందరి ఆసామీల స్థలంగా భావించిన కార్పోరేషన్ గత 2021 కరోనా లాక్ డౌన్ లో మేడే రోజున వీరి బడ్డీలను కరెంటు కనెక్షన్లను ప్రొక్లైనర్లతో తొలగించడంతో వీరి కుటుంబాలు వీధిన పడ్డారు. ఆ స్థలం అపరిచితుల ఆస్తి కాదని ఇటీవల నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ స్థలంగా బోర్డు నెలకొల్పింది. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యాలయ ఇన్ ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ను సంజయ్ నగర్ బాధితులు కలిసి పౌర సంఘం ఆధ్వర్యంలో పోరాడిన ఫైల్స్ దాఖలు చేశారు. యుద్ధప్రాతిపది కన స్పందించిన జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ బాధితులను పిలిపించి జిల్లా ఎస్ పి రిజిస్ట్రార్ ద్వారా దర్యాప్తు నిర్వహించి కార్పోరేషన్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించారు. అప్పటి ఆందోళనలో బాధితుల పక్షాన పౌర సంక్షేమ సంఘం నిలబడింది. మానవ హక్కుల సంఘానికి హైకోర్టుకు దస్త్రాలు దాఖలు చేయించింది. పూర్వ పరాల రికార్డు లను పరిశీలించి బాధితుల గోడును అవగాహన చేసుకుని ప్రభుత్వ చర్యలకు పూనుకోవడం పట్ల మర్రెడ్డి శ్రీనివాస్ ను కలిసిన పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రస్తుతం 80అడుగుల రోడ్ మార్జిన్ గా వున్న ఇక్కడి స్వాధీన స్థలం బయట 8మంది బాధితులకు కరెంటు కనెక్షన్ల మంజూరుతో బడ్డీలు నిలుకునే అవకాశం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. కోర్టు వ్యాజ్యాలు ఉన్నట్లయితే 8మంది బహుజనులకు వివిధ ప్రాంతాల్లో అవకాశం వున్న చోట 4ఐ6 సైజు బడ్డీ కొట్లు నిలుపుకునే చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారికి బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. పునరావాసం లేకపోవ డం వలన పలివెల ఆదినారాయణ మాదా బత్తుల నరసింహ మూర్తి కట్టా వీరబాబు పొట్నూరి వీరబాబు బిరదా చక్రం ఆల్లాడి శ్రీను కుటుంబాలు నాలుగేళ్ల నుండి ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ అద్దె అడ్వాన్సులు చెల్లించే ఆర్థికస్థితి లేనందున వీరి ఉపాధికి తగిన ఆశ్రయాలు కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పంపిన వినతి పత్రాల్లో కోరారు. వీరిలో ఒకరు ఎస్ సి ముగ్గురు బి సి ఇరువురు ఒసి వర్ణాలు గా వున్నారు.





## మెరుగైన వైద్య సేవలు అందించాలి:మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని

**మహానంది జనవరి 07సూర్య న్యూస్ :** ప్రజలకు అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని, తిమ్మాపురం, గాజుల పల్లె గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి, ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలింతకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2000 ఆమె చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగవాన్ దాస్, వెంకటరెడ్డి, ఎంబిహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మానవ దృక్పథంతో అనాధ పిల్లలను హక్కున చేర్చుకున్న పోలీసులు

**కాకినాడ బ్యూరో జనవరి 07సూర్య న్యూస్** పోలీస్ అంటే ఎంతో కఠినత్వంగా ఉంటారనుకుంటారు కానీ మాకు కూడా మనసుంది మానవ దృక్పథంతో మేము ఆలోచిస్తామని నిరూపించారు కాకినాడ టూ టౌన్ సీఐ ఎం అప్పలనాయుడు. ఈ నేపథ్యంలో కాకినాడ రామకృష్ణారావుపేటలో నివాసముంటున్న మీనా కుమారి అనే ఓ అనాధ మహిళ హత్య గావించబడినది ఆమెకు ఇద్దరు సంతానం వారికి కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో నేను ఉన్నానంటూ భరోసా కల్పించారు. కాకినాడ టూ టౌన్ సిఐ అప్పలనాయుడు తమ పిల్లల వయసు కలిగిన ఈ పిల్లలను తమ పిల్లల రూపంలో కనిపిస్తున్నారని తన వంతు బాధ్యతగా భోజనం, వారికి కావలసిన వస్తువులను అలాగే సంక్రాంతికి వస్తున్నందున వారికి కొత్త దుస్తులు కొని అందిస్తున్నామని సీఐ అప్పలనాయుడు తెలిపారు. అనాధలైన ఈ పిల్లలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. పిల్లల బాధ్యతలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు పిల్లల బాధ్యతలను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పిల్లలను గవర్నమెంట్ హాస్టల్ కు సంబంధించి గాని లేదా ఎవరైనా దత్తతు తీసుకుంటే గనక వారికి ఈ పిల్లలను అప్పగించే విధానాలను చేపడతామని సీఐ అప్పలనాయుడు పేర్కొన్నారు.





## పేట ఏఎంసీ రేస్ లో అంగన్వాడీ టీచర్
# సీతమ్మ ముందంజ



**జగ్గయ్యపేట జనవరి 07 సూర్య న్యూస్ :** జగ్గయ్య పేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కానుందన్న సమాచారంతో పలువురు ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు తమ అదృష్టాన్ని పరీక్షిం చుకునేందుకు కసరత్తులు ప్రారంభించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవి తర్వాత ఆ స్థాయిలో ప్రాధాన్యత ఉన్న పదవి జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్ పదవి.జగ్గయ్యపేట నియోజ కవర్గం మొత్తం గ్రామాలన్నీ జగ్గయ్యపేట ఏఎంసీ పరిధిలోనే ఉండటంతో ఈ పదవికి అత్యంత ప్రాధాన్యత లభించింది.గతంలో జగ్గయ్యపేట ఏఎంసీ పదవి బీసి మహిళలకు రెండు పర్యాయాలు, జనరల్ కేటగిరీలో రెండు పర్యాయాలు రిజర్వు కాగా ప్రస్తుతం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని వార్తలు వెలువడుతున్నాయి.జగ్గయ్యపేట ఏఎంసి చైర్మన్ పదవి కోసం పలువులు ఎస్సీ నాయకులు ప్రయత్నా లు ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లెల కొండ సతీమణి అంగన్వాడి టీచర్ సీతమ్మ రేసులో ముందున్నారు. సీతమ్మ కుటుంబం మొదటి నుంచి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు నమ్మిన బంట్లుగా, వీర విధేయులుగా పేరుంది.మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లెల కొండ కుటుంబం శ్రీరాం కుటుంబాన్ని మొదటి నుంచి అనుసరిస్తూ, మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.మల్లెల కొండ ఏఎంసీ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో కొండా తన సతీమణి సీతమ్మకు అవకాశం ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. మొదటి నుంచి శ్రీరాం సోదరులతో కలిసి నడిచిన మల్లెల కుటుంబం ఎన్నో క్లిష్ట పరిస్థితిలు ఎదురైనా తట్టుకొని వారితోనే ఉంటూ రాజకీయంగా అండగా నిలిచారు. కొండా కుటుంబ సభ్యులకు సముచిత స్థానం కల్పించాలని అనేక మంది ఎస్సీ నేతలు కోరుతున్నారు. పట్టణంలో విలియంపేట ప్రాంతాన్ని శ్రీరాం కుటుంబానికి పెట్టని కోటగా తీర్చిదిద్దిన కొండాకు రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించేందుకు శ్రీరాం సోదరుల సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మల్లెల కుటుంబీకులపై జగ్గ య్యపేట ప్రాంతంలో వివాదరహితులుగా, రైతులకు సేవలు అందించడంలో, మాటకు కట్టుబడే కుటుంబంగా ఉన్న పేరు సీతమ్మకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఏఎంసీ డైరెక్టర్ గా తన దైన శైలిలో పనిచేసి రైతులతో సన్నిహిత సంబంధాలను, మంచి అనుబంధాల్ని పెన వేసుకున్నారు.మల్లెల కుటుంబానికి పదవి ఇవ్వటం ఎస్సీ వర్గాలలో తెలుగుదేశం పార్టీకి మరింత ప్రతిష్ట పెంచుతుందని ఆ పార్టీలో పలువురు భావిస్తున్నారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం
## క్యాలెండర్ ఆవిష్కరించిన తహాశీల్దార్ వై నాగరాజు



**దుత్తలూరు జనవరి 07 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని నిరంతరాయంగా అన్ని వేళలా ప్రతి నిత్యం వార్తలు ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొందుచూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ముందుకు సాగుతున్న పత్రిక, సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక అని దుత్తలూరు మండల తహాశీల్దార్ వై నాగరాజు అన్నారు. అనంతరం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరపు క్యాలెండర్స్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

### శరవేగంగా జరుగుతున్న ఎంపీ ఎమ్మెల్యే
# ఆత్మీయ సమావేశ పనులు

**ఆత్మీయ సమావేశ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల**



**వింజమూరు జనవరి 07 సూర్య న్యూస్** వింజమూరు మండల కేంద్రంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి ఆత్మీయ సమావేశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దగ్గరుండి పరిశీలించి నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేయుచున్న కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

## ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**దేవనకొండ జనవరి 07 సూర్య న్యూస్:** ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ



జిల్లా నాయకురాలు రమీజాబి, తులసి, రాధిక, రాధా, లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సి నందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు.చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు నాగవేణి, అనిత,హైమావతి, నిర్మల, కమలాక్షి, కృష్ణవేణి, విజయలక్ష్మి,రాజమ్మ,కాంతమ్మ,జైనబీ, సుజాత, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక పట్టీనగర్ లో ట్రెంచ్ కొట్టిన మైనింగ్ శాఖ..
# విలేకరులా... ఇసుకాసురులా...!

**"సూర్య వెలుగు" కథనానికి స్పందన**

**బూర్గంపాడు జనవరి 07 సూర్య న్యూస్:** సూర్య వెలుగు పత్రికలో మంగళవారం నాడు ప్రచురితమైన విలేకరులా... ఇసుకాసురులా..కథనానికి భూగర్భ గనుల శాఖ స్పందించింది. ఈ మేరకు కథనంలో పేర్కొన్న నాలుగు గ్రామాల్లో నడుస్తోన్న స్టాక్ పాయింట్లలో ఒకటైన పినపాక పట్టీనగర్ లోని స్టాక్ పాయింట్లో కిన్నెరసాని వాగు నుంచి ఇసుక తోలకాలు స్తంభింపజేయాలనే ఉద్దేశ్యంతో కందకా (ట్రెంచ్)లు కొట్టించేందుకు మైనింగ్ శాఖ ఏడీ, సిబ్బంది హాజరయ్యారు. ఏడీ దగ్గరుండి మరీ ట్రెంచ్ కొట్టించి ఇక నుంచి ఈ ప్రాంతంలో ఎలాంటి ఇసుక లావాదేవీలు జరగకుండా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఇలా వచ్చారు...అలా వెళ్లారు:-** నాలుగు స్టాక్ పాయింట్లు ఉన్నాయని, అందులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక దందాను యధేచ్ఛగా కొనసాగిస్తున్న కొందరు విలేఖర్లు, రాజకీయ నాయకులు, తహసీల్దార్ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపకుండానే వెళ్లిపోయారు. కేవలం ఒకే ఒక్క స్టాక్ పాయింట్ పినపాక పట్టీనగర్ కే కందకాలు తవ్వి మిగతా మూడింటిని వదిలేయడం వెనుక





మతలబు ఏమైనా దాగి ఉందా అని అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తే అన్నింటికీ ట్రెంచ్లు కొట్టి వెళ్లే వారని, ఎందుకిలా ఒక్క స్టాక్ పాయింట్ కే కందకాలు తవ్వి, మిగతా వాటిని వదిలేయడం ఏంటని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఏదీ ఏమైనా ఇసుక అక్రమ రవాణా నడిపిస్తోన్న పలువురు గుండెల్లో రైళ్లు పరిగెట్టేలా చర్యలు తీసుకోవాలని, మిగతా స్టాక్ పాయింట్లపై కూడా కన్నేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మాలల భవన నిర్మాణానికి సహకరిస్తా..

**భవన నిర్మాణానికి లక్ష రూపాయల సొంత నిధులు మంజూరు**

**ఏలూరు శాసనసభ్యుడు బడేటి చంటి**




**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్** మాలల సంఘ భవన నిర్మాణానికి తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హామీ ఇచ్చారు. స్థానిక జన్మభూమి పార్క్ వద్ద గల మాలల సంఘ భవనాన్ని ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి సందర్శించారు. తొలుత తన సొంత నిధులనుండి రూ.1 లక్ష నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణంలో తన వంతు సహాయం చేస్తానని, తెలిపారు. మాలల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ, ఎస్సీ సెల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, అలాగ రవికుమార్, రాగోలు సురేష్, సరిపల్లి పెద్దిరాజు, చిప్పాడ మున్ని, బత్తిన వనిత, తుళ్ళి మల్లి మని,ప్రసన్న,పలువురు టిడిపి కార్యకర్తలు, మాలల సంఘం జేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో పంట కాలువల అభివృద్ధికి కృషి

**తూటికాడ నిర్మూలనకు చర్యలు**

**కృష్ణా బ్యూరో జనవరి 07సూర్య న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో పంట కాలువల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు అశ్వారావుపాలెం నీటి సంఘం



అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం సాగునీటి సంఘ పరిధిలోని సిద్దయ్యకోడు, రెండో నెంబర్ పంట కాలువల్లో ఇరిగేషన్ శాఖ నిధులతో తూటికాడ నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయించారు. అశ్వారావుపాలెం, బందలాయి చెరువు, గుడివాక వారిపాలెం ఆయకట్టు రైతులకు మేలు చేసేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ రవితేజ, నీటి సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అవినీతిపై
# ఒక లుక్ వేయండి సీఎం సార్..!

**విశాఖపట్నం జనవరి07సూర్య న్యూస్ :** విశాఖ టౌన్ ప్లానింగ్లో పలు జోనుల్లో అవినీతి నిర్మాణాలు వెనుక భారీ ఎత్తున కుంభకోణం సాక్షాత్తు అధికారుల సహకరిస్తున్నట్టు సమాచారం అధికారులను ప్రశ్నిస్తే నాయకులు అండ దండలు ఉన్నాయని చెప్పి త ప్పించుకుంటున్న వైనం జీవీ ఎంసీ పలు జోనుల్లో అవినీతి నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి నిబంధనలకు విరుద్ధంగా ప్లాన్లకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీ స్థాయిలో నష్టం చేకూరేలా నిర్మాణాలు ఉన్నాయి ఇరుకురికి సందడిలో బహులోంతస్థుల నిర్మాణాలు జరగడం ద్వారా ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది అధికారులకు లంచాలు ఇవ్వడం



ద్వారా ఆ నిర్మాణాలకు అప్రూవల్ చేస్తున్నారు మున్సిపాలిటీ వాటర్ విద్యుత్ సమస్యలతో పాటు గాలి వెల్తురు సొర పడకుండా ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగేలా ఆక్సిజన్ లెవెల్స్ లేకుండా నిర్మాణాలు జరుపుతూ అనుమతులకు మించి యూనిట్లు నిర్మాణం చేస్తున్నారు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన అధికారుల స్పందన కరువైంది కుర్చీలు కదలకుండానే నిర్మాణాలను పర్యవేక్షించకుండానే అధికారులు ఫిర్యాదు దారులకు సమాధానాలు చెప్పేస్తున్నారు.నిర్మాణాలకు నోటీసు ఇచ్చామని చెప్తున్నారు ఆ నోటీసులకు ఎటువంటి విలువ ఉంది నోటీసులు నోటీసులు గానే మిగులుతున్నాయి గానీ నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మించి సదరు బిల్డర్లు అమ్మకాలు కూడా జరిపేస్తున్నారు యూనిట్లు పెరిగితే ఒక రేటు యూసీలకు ఒక రేటు ఇలా అధికారులు ఒక రేట్ ఫిక్స్ చేసుకొని అధికారులు నాయకులు పంచుకుంటున్నారు జీవీఎంసీ జోన్ 5 పలవార్డుల్లో ఇటువంటి నిర్మాణాలు అధిక శాతం లో దర్శనమిస్తున్నాయి అధికారులు స్పందన కరువైంది ప్లానింగ్ సెక్రెటరీ నిర్లక్ష్యం వెనుక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్పష్టంగా తెలుస్తుంది జీవీఎంసీ జోన్5, కంచరపాలెం,రైల్వే న్యూ కాలనీ,అల్లిపురం,మాధవధార, అక్కయ్యపాలెం,పరిసర ప్రాంతాల్లో సర్వే నంబర్లు మార్చి,అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి వీటిపై సమగ్ర దర్యాప్తు చేయలేని అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన ఎటువంటి స్పందన లేదు, ఇంటెలిజెన్స్,విజిలెన్స్,ఏసీబీ, వ్యవస్థలు కూడా పూర్తిగా విఫలమవుతున్నాయా అని ప్రజల ఆవేదన చెందుతున్నారు సీఎం నగరాన్ని సందర్శించినప్పుడైనా నగర పాలక సంస్థలో ఇటువంటి అనాధికారిక నిర్మాణాలపై అస్సలు టౌన్ ప్లాన్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై సీఎం స్థాయి వ్యక్తి దర్యాప్తు చేస్తేనే కానీ ఈ అక్రమలా బాగోతం బయట పడదని స్థానికులు అంటున్నారు.

# అభివృద్ధి సంక్షేమాలే టిడిపి అజెండా

**సూపర్ సిక్స్ దశల వారీగా అమలు చేస్తాం...అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి**

**బిపిసిఎల్ రిఫైనరీ నిర్మాణం నిరుద్యోగ సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**కోవూరు జనవరి 07 సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం పంచాయతి పరిధిలోని సాలుచింతల సెంటర్ మసీదు వీధిలో 8 లక్షల 50 వేల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును ఆమె శంఖుస్థాపన చేశారు. అనంతరం వివిధ సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం సంక్షేమమే లక్ష్యంగా విన్నూత్న పథకాలకు శ్రీకారం చుడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటకం రాకుండా సంక్షేమ పథకాలు అమలు చేసే సామర్థ్యం చంద్రబాబు నాయుడు కే వుందన్నారు. అప్పుల భారంతో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి యిప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి కూడా నోచుకోని గుంతల రోడ్ల దుస్థితి సంక్రాంతి నాటికి



మెరుగవుతుందన్నారు. 12 కోట్ల 50 లక్షలు వెచ్చించి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే అభివృద్ధి పనుల నిర్మాణ కార్యకలాపాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులను పార్టీ క్యాడర్ పర్యేక్షిస్తూ మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మీదేనని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. నెల్లూరు జిల్లాకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ రాకతో వేల సంఖ్యలో యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బిపిసిఎల్ లాంటి భారీ పరిశ్రమ నెల్లూరు జిలాకు వచ్చేందుకు సహకరించిన ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, పోతిరెడ్డి పాళెం సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, ఎంపిపి తుమ్మల పార్వతి, జెడ్పిటిసి కవరగిరి శ్రీలత, మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, శివారెడ్డి, లక్ష్మి నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఓ దళిత మహిళ ఆవేదన రజకులు..!

**ఓ దళిత మహిళకు చెందిన భూమిని ఇది దోబీ**

**ఘాటు భూమి మాది అంటూ రజక కులస్తులు**

**దౌర్జన్యం చేస్తున్నట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది**

**పోలీసులు ఆమె గోడు పట్టించుకోవటం లేదని బాధితురాలు ఆవేదన..!**

**కొడవలూరు జనవరి 07 సూర్య న్యూస్** మండలం లో విడవలూరు కు చెందిన రజక కులస్తులకు ప్రభుత్వం దోబి ఘాట్ కు కేటాయించిన ఐదు ఎకరాల భూమిని లో దోబి ఘాటు నిర్మించకుండా ఆ కులంలోని కొందరు ఆ భూమిని అమ్మి వేసుకుని సొమ్ము చేసుకుని వ్యాపారాలు చేసుకుం టున్నారు. ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో ఓ దళిత మహిళ భూమిని రజక కులస్తులు రాజకీయ పలుకుబడితో వారి బంధువుల పేరుతో వన్ బి, అడంగల్ రికార్డుల్లో నమోదు చేసుకున్నట్లు తెలుస్తుంది. దీంతో ఆ కులస్తులు ఓ దళిత మహిళ ను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుంటూ దౌర్జన్యం చేస్తున్నట్లు ఆ మహిళ వాపోయింది. దళిత మహిళ భూమిలోకి వెళ్లి ఆమె పొలానికి నాటి ఉన్న కంచెను పీకి వేసి ఆమెపై దౌర్జన్యం చేస్తూ ఆమెను చంపుతాము అని బెదిరిస్తున్నట్లు వారం రోజుల క్రితం విడవలూరు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత మహిళా భూమి విడవలూరు గ్రామ సర్వేనెంబర్ 12 24బి2 లో ఒక ఎకరా 70 సెంట్లు ఉంది. రజక కులస్తులకు సంబంధించి 12 24బి1 లో ఉన్న భూమిని వారు కొంత భూమిని ఇతరులకు అమ్మి వేసినారు. మిగిలి ఉన్న భూమి ఇతరులకు లీజుకు ఇచ్చి అనుభవిస్తున్నారు . దోబీ ఘాట్ కు ఇచ్చిన భూమిలో దోబి ఘాటు నిర్మించకుండా పొలాలు చేసుకోని అనుభవిస్తుంటే రెవిన్యూ అధికారులు వారికి వంత పాడుతూ ఉండటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి దళిత మహిళల నాకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యేలు కలిసిన తెదేప నాయకులు

**పామిడి జనవరి 07 సూర్య న్యూస్** గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా




ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ మరియు పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ ని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడమే తెదేపా నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం మండల ఇన్చార్జ్ ఈశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరము కాదు మమ్ములను నమ్మి ఓటు వేసారూ ఐదు సంవత్సరాలు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి,కరూర్ శివశంకర్, సుంకప్ప, మాజీ ఎంపీటీసీలూ జింకల సంజీవ శ్రీనివాసులు ,నిమ్మకాయల శీనా,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ గ్యాస్ వినియోగిస్తున్న హొటల్స్ పై చర్యలు తీసుకోవాలి

**: జై ఆంధ్ర కమిటీ సభ్యులు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్** డొమెస్టిక్ గ్యాస్ వినియోగిస్తున్న, హొటల్స్ పై చట్టపరమైన చర్యలు, తసుకోవాలని. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గానికి



చెందిన జై ఆంధ్ర కమిటీ రాష్ట్ర సలహాదారు సభ్యులు, పి శ్యాం బాబు. కనకపుడి వెంకటేశ్వర రావు, ఎం యోనా లు మంగళ వారం , నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి కి. వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ వినియోగిస్తున్న టీ స్టాల్స్, బార్ అండ్ రెస్టారెంట్. హొటల్స్ పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, కోరారు గ్యాస్ గురించి వినియోగదారుడు ప్రశ్నిస్తే డెలివరీ బాయ్స్ నిర్లక్ష్యంగా, సమాధానం ఇస్తున్నారని ఈ విధంగా ఉంటే జై ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఏకగ్రీవంగా చేగొండపల్లి పీసా కమిటీ ఎన్నికలు



**పోలవరం జనవరి 07 సూర్య న్యూస్:** చేగొండపల్లి గ్రామంలో పిసా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు అగ్రికల్చర్ ఏవో రాంబాబు గారు తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన తాలు లేకుండా ప్రశాంతంగా ముగిసేయని చెప్పారు ఎన్నికైన పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు పదవి కాలం ఐదేళ్లపాటు ఉంటుందని ఆయన తెలిపారు నూతనంగా ఎన్నికైన పీసా కమిటీ కు గ్రామ సర్పంచి అధ్యక్షులుగా వ్యవహరిస్తారని అన్నారు.

## పోడు భూములకు విద్యుత్ లైన్ల మంజూరుకై పరిశీలించిన డిఈ

**మహబూబాబాద్ జనవరి 07 సూర్య న్యూస్:** బయ్యారం మండలం నామలపాడు పంచాయతీ ధర్మాపురం గ్రామంలో ఆదివాసి గిరిజనుల ప్రజలు సాగు చేసుకుంటున్న



పోడు భూముల సర్వే నెంబర్ 452 లో సుమారు 2000 ఎకరాలకు పై చిలుకు భూములకు గత 60 ఏళ్లుగా వర్షాధారం మీద ఆధారపడి సాగు చేసుకుంటున్నామని, విద్యుత్ సౌకర్యం లేక వ్యవసాయానికి అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఎంత కష్టపడి వ్యవసాయం చేసిన సమయానికి నీళ్లు అందక తీవ్రంగా నష్టపోతున్నమని వెంటనే విద్యుత్ లైన్ల సౌకర్యం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ని ఆ గ్రామ పోడు రైతులు కోరడంతో వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి విజయ్ కుమార్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయుటకు ఆ సర్వే నెంబర్లు గల పోడు భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎమ్మెల్యే తో మాట్లాడి అతి త్వరలో పోడు భూములకు విద్యుత్ లైన్ మంజూరు చేస్తామని తెలిపారు.దీంతో 60 యేండ్లగా ఎదురుచూస్తున్న పోడు భూములకు విద్యుత్ సరఫరా కల నెరవేరుతుందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, డిఈ విజయ్ కుమార్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కి స్థానిక ఆదివాసి గిరిజన పోడు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్,ధనసరి వీరభద్రం,సైదులు,దారం రఘుపతి, రాంమ్మూర్తి, జంపన్న, రాందాసు,రైతులు పాల్గొన్నారు.

# కురుబలను ఎస్సీ జాబితా నుండి తొలగించాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి ...ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్**

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 07 సూర్య న్యూస్ :** ఎస్సీ కుల గణనలో కురువ బోయ కులస్తులను ఎస్సీ కులగననులో చేర్చారు వెంటనే తొలగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే ఎల్ స్వామిదాస్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం గుంతకల్ డివిజనల్ రెవిన్యూ ఆఫీస్ ముందు ఎస్సీ ఎస్టీ దళిత సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. అనంతరం వినతిపత్రం మెమొరండం ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ, గుంతకల్ సబ్ డివిజనల్ వారిగా ఎస్సీ కులగననలో బీసీ కులాలను ఎస్సీ జాబితాలో చేర్చడం ఏమిటని ఆరోపించారు.బీసీ కురువ కురబలను ఎస్సీ జాబితాలో చేర్చడం అభ్యంతరం తెలుపుతూ ఎస్సీ ఎస్టీ సంఘాలు దళిత ప్రజా సంఘాల ఐక్యతతో ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి, అంటరానితనానికి వివక్షతకు గురి అయిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి కానీ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలు కాని వారిని కురువ కురుబలను ఎస్సీ జాబితాలో గుంతకల్లు ఉన్నటువంటి సచివాలయాల ఉద్యోగులు చేర్చడం జరిగింది ఇది చట్టవిరుద్ధం నిజమైన అంటరాని కులాలకు అన్యాయం



జరుగుతుందన్ని ,అంతేకాకుండా రాజ్యాంగంలో వివక్షతకు గురైన గుడికి బడికి దూరము అయిన దుర్భరమైన జీవనం గడుపుతున్న మాల మాదిగ రెల్లి, పాకి తోటి మాలదాసు మాదిగ దాసు , గోసంగి మాస్తిన్ మాల అనే 59 ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబాటుతనానికి గురి అయిన ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది కావున కురువ కురవలను ఎస్సీ జాబితాలో చేర్చడం ఖండిస్తున్నాం ఎస్సీ కులగననలో తప్పుడుగా దొంగగా అక్రమంగా అడ్డదారిలో కొన్ని కులాల వారు కొంతమంది ఎస్సీ సర్టిఫికెట్లను పొందుచున్నారు దీనిపై సమగ్ర విచారణ జరిపి ఫేక్ కులాలను అడ్డదారిలో వచ్చిన వారిని గుర్తించి వెంటనే తక్షణమే ఎస్సీ జాబితాలో నుంచి తొలగించి నిజమైన ఎస్సీలకు న్యాయం చేయాలని ఆర్డీవోఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు ఎం మహేంద్ర ,ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ ,కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు జగ్గిలి రమేష్ ,రాయలసీమ దళిత సంఘం అధ్యక్షులు తగరం రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేష్ మాదిగ ,నాయకులు సి నర్సింహులు మాదిగ, లక్ష్మీనారాయణ మాదిగ, మద్దిలేటి మాదిగ, కిష్టప్ప మాదిగ ,రామచంద్ర, నరసప్ప, అడ్వకేట్ కోరి చంద్రశేఖర్, మాల మహానాడు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాలాంజనేయులు ,ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జన్నే మస్తానయ్య ,సిపిఎం సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు టౌన్ కార్యదర్శి గోపీనాథ్ సూరి, శ్రీనివాసులు ,జయరాం, రవి ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల అభివృద్ధికి భూసమస్య పరిష్కారమే కీలకం

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్** ప్రభుత్వాలు ఎన్ని పథకాలు, చట్టాలు చేపట్టినా గ్రామీణ పేదల సమస్యల పరిష్కారం కావని సమగ్ర భూపంపిణీ ద్వారానే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర



ప్రధానకార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఉద్ధరాజు రామం భవనంలో జరిగిన అమరజీవి అన్నే వెంకటేశ్వరరావు 21వ వర్ధంతి సందర్భంగా జరిగిన స్మారక భూసదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసదస్సుకు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రవి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో 29 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ ప్రభుత్వభూములున్నాయని వాటిని సంపన్నులకు కట్టబెట్టడానికే భూ ఆక్రమణ చట్టాన్ని తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. కిలో రెండురూపాయల బియ్యం పథకం ప్రవేశపెట్టి 40ఏళ్లు గడిచినా ఈరోజుకి వాటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందంటే పేదరికం ఏమాత్రం సమసిపోలేదనేది అర్థం అవుతుందన్నారు. పాలకపార్టీల ఎన్నికల ప్రణాళికలో భూపంపిణీ ఎజెండా లేదని గుర్తుచేశారు. భూమి బిక్షంగా కోరితే దక్కదని పోరాడితేనే సాధించుకోగలమని పుచ్చలపల్లి సుందరయ్య,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు చెప్పార న్నారు. వారి బాటలోనే అమరజీవి స్వాతంత్ర సమరయోధుడు వ్యవసాయకార్మిక,రైతు సంఘాల నాయకుడు త్యాగజీవి అన్నే వెంకటేశ్వరరావు ఆయన భార్య అనసూయమ్మలు ప్రజల హక్కుల కోసం భూసాధన కోసం అంకితం చేశారని కొనియాడారు. పాలకులెందరు మారిన భూసమస్యను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇందుకు భూస్వాములు సంపన్నులకు వ్యతిరేకమైన వారి గుప్పెట్లో ఉన్న ప్రభుత్వ భూములు లాక్కొని పేదలకు పంచి పెట్టాల్సి వస్తుందనే భూ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. ఓట్లు,సీట్లు కోసం పేదల తరపున మాట్లాడుతున్నట్టు పాలకపార్టీలన్నీ నటిస్తున్నాయన్నారు. కానీ ఆచరణలో ప్రభుత్వ భూములే కాదు, సంపదలన్నింటిని సంపన్నులు,పెత్తందారులకి కట్టబెట్టడానికే ప్రభుత్వాలు కోరుకుంటున్నాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల తతంగం కూడా ఆ కోవలోనే సాగుతుందన్నారు. గొర్రెలుతినేవాళ్ళు పోయి బర్రెలుతినేవాళ్ళు వచ్చినట్లు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూములు కొల్లగొట్టారని విమర్శిస్తున్న కూటమి ప్రభుత్వం రిలయన్స్ కు కోరినచోట ఐదులక్షల ఎకరాల వరకు కట్టబెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. ఎవడబ్బ సొమ్మని రాష్ట్రంలో భూములు వాళ్లకు కట్టబెడతారని కూటమి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. భూమి దక్కితేనే ఆత్మగౌరవం,సామాజిక గుర్తింపు కూడు,గూడు,గుడ్డ,విద్యా,వైద్యం తమ కాళ్లపై తాము సాధించుకోవచ్చన్నారు. ఇందుకు యావన్మంది గ్రామీణపేదలు తమ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్,సీలింగ్,బంజర భూముల సాధనకోసం ఐక్యమై పోరాడాలని తద్వారానే అన్నే వెంకటేశ్వరరావు ఆశయాలు సాధించగలుగుతామని ప్రజలకు పిలుపునిచ్చారు.జిల్లాలో కొల్లేరు, అయ్యపరాజు గూడెం అటవీ భూములు వేలాది ఎకరాలు పేదలు సాధించేలా తమ యావజీవితాన్ని పోరాటాలకు అంకితం చేసిన ధన్యజీవులని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకుని పేదల హక్కుల కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని సంపన్నుల ఆక్రమణకు గురైన దోసపాడు జంగారెడ్డిగూడెం, టీ నర్సాపురం మండలాల్లోని ఎర్ర కాలువ మిగులు భూములు ఏజెన్సీలోని ఎల్ టి ఆర్ బొమ్మలు పంచాలని డిమాండ్ తగిన హక్కులు కల్పించాలని కోరారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, నాయకులు ఎస్ మహంకాళి రావు, యు. వెంకటేష్, ఎం సుధరాణి, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పోలీసుల అదుపులో కడప ఎంపీ పిఏ రాఘవరెడ్డి

**పులివెందుల జనవరి 07 సూర్య న్యూస్:** కడప ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డిని పులివెందుల పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు ఈ మేరకు పులివెందు లలోని రాఘవరెడ్డి నివాసంలో మంగళవారం మధ్యాహ్నం పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు అర్బన్ ,సిఐ నరసింహులు పిఏ'రాఘవరెడ్డిని విచారణకు తీసుకెళ్లారు, ఇప్పటికే పలు దఫాలుగా పులివెందుల పోలీసులు రాఘవరెడ్డిని, విచారించారు తాజాగా ఇంటి వద్దకే వచ్చి పోలీసులకు అదుపులోకి తీసుకోవడంతో అరెస్ట్ కే అని అనుమానాలకు దారితీస్తోంది.



## బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహకారముతో అభివృద్ధి కార్యక్రమాలు

**మునగాల కృష్ణ ప్రసాద్ సహాయంతో రోటరీ క్లబ్ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు**

**తిరుపతి/ నాయుడుపేట జనవరి 07సూర్య న్యూస్** నాయుడుపేటలోని జెడ్పి ఉన్నత పాఠశాల ఎల్ ఎ సాగరమ్ నందు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారి ఆర్థిక






సహకారముతో మునగాల కృష్ణ ప్రసాద్ సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 3.80 లక్షల రూపాయలతో విద్యార్థులకు భోజనం చేయడానికి, సమావేశములు,ప్రార్థన చేయడానికి అనుకూలంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేయడమైనది. ఆడియో సెట్ అందజేయడం జరిగినది. సుమారు 20 మందికి విద్యార్థులకు వ్యాస రచన, వత్రుత్వం పోటీలు నిర్వహించి విజేతలకు మరియు ప్రతి క్లాస్ కి మొదటి రెండు ర్యాంకులు వారికి మొమెంటోలు, సర్టిఫికెట్లు అందజెసారు. స్కూల్ ప్రధానొపద్యాయులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజ గోపాల్, సెక్రెటరీ రామమోహన్, మునగాల కృష్ణారావు లకు సాలువాలు కప్పి పుష్పగుచ్ఛముతొ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిగిరీష్, రామకృష్ణ స్వరూప్, నాగురయ్యా, బట్టా సుబ్రమణ్యం,, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, రామచంద్ర రెడ్డి, సుబ్రహ్మణ్యం,కుసుమ కుమారి, ప్రమీల దేవి, స్కూలు ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ సేవా సమితి సేవా కార్యక్రమం

**జగ్గయ్యపేట జనవరి07 సూర్య న్యూస్** శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట యూత్ కమిటీ ఉపాధ్యక్షులు పసుమర్తి రవితేజ కుమారుని పుట్టినరోజు సందర్భంగా కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణమూర్తి సేవాసమితిలో మానసిక వికలాంగులైన బాల,బాలికలకు మంగళవారం భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిస్ట్రిక్ యూత్ కమిటీ అధ్యక్షుడు చౌట వెంకట రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి అప్పారావు నాగేశ్వరి, చౌట వెంకట సురేష్, భవాని, బూరెల కరుణాకర్, సుధేష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమం వారు బాబు కు ఆశీర్వచనాలు అందించి,ఈ కార్యక్రమం అందరికి స్ఫూర్తి దాయకమన్నారు



# ప్రజా సమస్యని పట్టని నాయకులు..!

**ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసేకి సమయం సరిపోతుందా..!... సీనియర్ కార్యకర్తలు ఆవేదన..!**

**పామిడి జనవరి 07 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలిచినప్పటి నుండి పామిడి పట్టణంలో కొంతమంది నాయకులు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునేందుకు సమయాన్ని అంతా వృధా చేశారని పామిడి పట్టణ తెదేపా కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఎందుకంటే పామిడిలో కొంతమంది ప్యాకేజీ నాయకుడు మాట విని ప్యాకేజీ నాయకుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న వారు పనులు మాత్రం వారు చేసుకుని కుటుంబం సభ్యులపై కష్టపడిన కార్యకర్త గురించి ఏమాత్రం ఆలోచించకుండా ఉండడం పై పలు అనుమానాలకు తావిస్తోందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరలా కొంతమంది ప్యాకేజీ నాయకుడు వెనుక వెళ్లి మేము ప్రగల్బాలు పలుకుతున్నారు కార్యకర్తల గురించి పట్టించుకుంటానని చెప్పడం దేవుని కేరుకు గానీ ఆ నాయకుడు పని మాత్రం అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తనదే జరగాలంటాడు అవినీతికి కేరాఫ్ అడ్రస్ నాయకుడు ఎవరైనా పని కావాలని అడిగితే అంతా నాకే తెలుసు అని పెత్తనాలు చేస్తూ ఉండటంపై కూటమి నాయకులు గుసగుసలాడుతున్నారు. ఎవరు ఏమి చెప్పినా గుమ్మనూరు కుటుంబం నేను చెప్పినట్టే వింటుంది అంతా నా దగ్గరికి రండి అని ఎమ్మెల్యే కుటుంబానికి చెడ్డపేరు తీస్తున్నాడని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గుంతకల్ నియోజకవర్గం గుమ్మనూరు జయరాం గెలిచిన తర్వాత చాలామందికి మంచి జరగడమే గాక మధ్యతరగతి కుటుంబాలు కూడా గాలి మాటలు విని గాలి నాయకులు మాట వినకుండానే కార్యకర్తలు ఇదేచంగా చెప్పడం పల అనుమానాలకు ఇలాంటి నాయకులను దూరం పెట్టి కార్యకర్తలకు అందుబాటులో ఉండి అందరికి మంచి చేయాలని ఒక నాయకుడు పోతే మరొక నాయకుడు నాదే జరిగిందని పెత్తనాలు చలాయిస్తూ ఉండటంపై అటు పార్టీకి ఇటు ఎమ్మెల్యేకి చెడ్డపేరు తీస్తున్నారు ఇప్పటికైనా అందరికీ న్యాయం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.

### కిషోర బాలికల వికాసం
# అభివృద్ధి లక్ష్యం
సిడిపిఓ నాగలక్ష్మి

**గోపాలపురం జనవరి 07 సూర్య న్యూస్:** కిశోరి వికాసం కౌమారదశలో ఉన్న బాలికల సాధికారత అభివృద్ధిని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ కె నాగలక్ష్మి తెలిపారు. మంగళ వారం మండల పరిషత్ సమావేశ పు హాలులో కిశోర బాలికల వికాసం కౌమారదశపై శిక్షణా తరగతులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ కె నాగలక్ష్మి మాట్లాడుతూ. 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలు, గ్రామీణ, అట్టడుగు వర్గాల వారు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి రూపొందించబడింది ఆరోగ్యం, పోషణ, విద్య దృష్టి పెడుతుంది. కిశోరి వికాసం,లక్ష్యాలుఆరోగ్యం పోషణ కౌమార బాలికల పోషకాహార.ఆరోగ్యం పరిశుభ్రత పద్ధతులు, రుతుక్రమ, కౌమార పునరుత్పత్తి ఆరోగ్యం అవగాహన, ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం, వైద్య సలహాలు అందించడం.విద్య నైపుణ్యాభివృద్ధి:యుక్తవయస్సులో ఉన్న బాలికలలో పాఠశాల డ్రాపౌట్ రేటును తగ్గించడం. జీవనోపాధి, సాధికారత, వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధిని,డిజిటల్ అక్షరాస్యత, జీవన నైపుణ్యాల ప్రోత్సహించడానికి. సామాజికబాల్య వివాహాలు, లింగ వివక్ష బాలికలపై హింస సమస్యలను పరిష్కరించేందుకు. పీర్ లెర్నింగ్ ద్వారా ఆత్మవిశ్వాసం నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం. కుటుంబాలు, కమ్యూనిటీలలో నిర్ణయం, ప్రోత్సహించడం.రక్షణ భద్రత: యుక్తవయస్సులో ఉన్న బాలికలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం.బాల్య వివాహాల నిరోధక చట్టం, లైంగిక నేరాల, పిల్లల రక్షణ( పి ఓ సి ఎస్ ఓ) చట్టంతో సహా బాలల హక్కులు, రక్షణ చట్టాల అవగాహన కల్పించడం ఆపదలో ఉన్న బాలికలకు రక్షణ, పునరావాసం కౌన్సెలింగ్ సేవలను, రక్తహీనత రేట్లు మెరుగైన ఋతు పరిశుభ్రత నిర్వహణ వంటి యుక్తవయసులోని బాలికలలో మెరుగైన ఆరోగ్య%శీ%. డ్రాపౌట్ రేట్లు తగ్గాయి. నైపుణ్యాభివృద్ధి బాలికల, మెరుగైన జీవనోపాధి, ఆర్థిక స్వాతంత్ర్యానికి దారితీస్తుంది.యుక్తవయస్సులో ఉన్న బాలికల హక్కులు శ్రేయస్సును రక్షించడంలో బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే . అజయ్ బాబు, ఎంపీడీవో బిఎస్ఎస్ శ్రీనివాస్, ఏ సి డి పి ఓ, యు వి పద్మావతి, వీఆర్వోలు, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

### స్మైల్ హాస్పిటల్ వారిచే...
## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**జగ్గయ్యపేట జనవరి07 సూర్య న్యూస్** స్థానిక స్మైల్ హాస్పిటల్ వారు దరణి కోట పెన్షనర్స్ భవనంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల కోసం,వారి కుటుంబాల కోసం



మంగళవారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు, వందమందికి పైగా రిటైర్డ్ ఉద్యోగ స్తులు వారి కుటుంబాలు,ఆరోగ్య సేవలు పొందారు.బిపి, బ్లడ్ షుగర్,ఆక్సిజన్ శాతం.2డి ఎకో పరీక్షలు, డాక్టర్ రమణారావు వైద్య పరీక్షలు, ఆర్థో మరియు ఇతర బ్లడ్ పరీక్షలు రిటైర్డ్ ఉద్యోగస్తులకు,వారి కుటుంబాలకు,. ఎంతో ఉపయోగపడ్డాయి.ఈ వైద్య పరీక్షలు ఏర్పాటు చేయడంలో స్మైల్ హాస్పిటల్ ఇన్చార్జి శ్రీనివాస్ మరియు వారి వైద్య బృందం, ఎంతగానో సహకరించారు, అందరికీ రిటైర్డ్ ఉద్యోగస్తుల కుటుంబాల తరపున గౌరవ అధ్యక్షులు ధరనికోట వెంకటరమణ,ప్రెసిడెంట్ దారా వినోదబాబు,సెక్రటరీ చింతల తిరుపతయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

## సొసైటీని తనిఖీ చేసిన ఆర్డీవో



**తాళ్ళపూడి జనవరి 07 సూర్య న్యూస్ :** తూ. గో జిల్లాలో రైతులకి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవిన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత అన్నారు సోమవారం సాయంత్రం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎల్. ఎస్. సీ సొసైటీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రైతులకి ఫెర్టిలైజర్స్ సరఫరా చేసే క్రమంలో రైతు వివరాలు, ఆధార్ కార్డు సంఖ్య ఆధారంగానే సరఫరా చేయాలన్నారు.

### కల్వరి రక్షణ చర్చ్ సంస్థ...
## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన






**యాడికి జనవరి 07 సూర్య న్యూస్** మండలంలోని చింతలాయ పల్లె గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు హాజరయ్యి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. తాడపత్రి మండలం తలారి చెరువు కలవరి చర్చి వ్యవస్థాపకులు శ్రీనివాసులురావు చర్చి పాస్టర్ స్టిఫిన్ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపురం వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, థైరాయిడ్, కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత సమస్యలు, కిడ్నీ సమస్యలు, చర్మవ్యాధుల మీద ప్రత్యేక వైద్యులు, నిపుణులు ప్రజలకు తగు పరీక్షలు చేసి ఉచిత మందులు అందించడం జరిగింది. అలాగే కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించారు. దాదాపు 225 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలవరి చర్చి వ్యవస్థాపకులు శ్రీనివాసులురావు. చర్చి పాస్టర్ స్టిఫిన్, సి. వెంకటరాముడు, చింతలాయ పల్లె వెంకటరాముడు.రాజశేఖర్, సుధీర్ గ్రామ ప్రజలు రైతులు ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చాగల్లు జనవరి 07 సూర్య న్యూస్ :** చాగల్లు నుంచి లక్ష్మీపురం వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ద్వారా సుమారు రూ. 8 కోట్లు వ్యయంతో రోడ్డును నిర్మిస్తున్నట్లు వెల్లడించారు ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు .

# శివాలయంలో జరుగుతున్న అవినీతి లీలలు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివాలయంలో కొత్తగా చేపడుతున్న నిర్మాణాలు హిందూ భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నందిగామ శివాలయంలో ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, వాస్తు ప్రకారం తూర్పు ఈశాన్యం వైపు బరువులు ఎత్తులు ఉండకూడదు కానీ ప్రస్తుతం ఈ శివాలయంలో ఉన్నాయని, ప్రస్తుత శివాలయం చైర్మన్ ఎంతో సదుద్దేశంతో తన సొంత నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు కానీ నందిగామ రామలింగేశ్వర స్వామికి నాలుగు ఉపాలయాలు పంచలింగాలు ఉన్నాయని, వాటిని పునర్నిర్మాణాలు చేపట్టాలనే సదుద్దేశంతో ఆగమ శాస్త్రానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టారని, కానీ కొంతమంది ఆక్రమణ అక్రమ దుకాణదారులు అయిన కొందరు వ్యక్తులు ఈ పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని, వీరికి కొంతమంది శివాలయం ఉన్నత అధికారుల సహకారంతో వారికి ముడుపులు ఇస్తూ తమ అక్రమ నిర్మాణాలకు ఏమీ కాకుండా చూసుకుంటున్నారని శివయ్య భక్తులు వాపోయారు.అసలు నందిగామ శివాలయం ఆక్రమణ అక్రమ నిర్మాణాలతో కూచించుకుపోయిందని శివాలయంలో కార్తీకమాసం మరియు జ్వాల తోరణం అప్పుడు కళ్యాణోత్సవం అప్పుడు శివరాత్రి మరియు ఇతర మహా పర్వదినాలలో భక్తులకు అసౌకర్యం కలుగుతున్నదని, భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కేవలం కొద్ది



మంది వ్యక్తుల ప్రయోజనం కోసం 60000 పైచిలుకు మంది నందిగామ హిందువుల మనోభావాల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించి దేవాలయాన్ని విశాలం చేయాలని భక్తులు కోరుకుంటున్నారు దేవాదాయ శాఖ పై అధికారి ఒకరు శివాలయానికి విచ్చేసి శివాలయం ప్రాంగణంలో అక్రమ దుకాణదారులతో సంభాషించారు. కానీ అక్రమ నిర్మాణాల వైపు మాత్రం కన్నెత్తైనా కూడా చూడలేదని, ఈ దుకాణదారుల మాఫియా దేవాలయ అధికారిని సైతం లోపర్చుకున్నారని భక్తులు అనుమానిస్తున్నారు.అంతేకాకుండా ఈవో ఆఫీస్ కూడా పగలగొట్టి దాని రికార్డులను అద్దె రూమ్ లో పెట్టారు. కానీ అక్రమ దుకాణాలు మాత్రం తొలగించకుండా అక్రమ దుకాణ దారులకు కొమ్ము కాస్తున్నారని, ఈ పాపంలో నందిగామ శివాలయం ఉన్నత అధికారులు పాత్ర కూడా ఉన్నట్లు భక్తులు భావిస్తున్నారు. కనుక దేవాలయ అధికారులు భక్తుల మనోభావాలతో ఆటలాడకుండా అక్రమ నిర్మాణాలను తొలగించి హిందువుల మనోభావాలను కాపా డాలని భక్తులు కోరుకుంటున్నారు. శివునితో పెట్టుకున్న ఎవ్వరూ బాగుపడలేదని శివాలయాన్ని విశాలం చేసే ప్రక్రియకు ఎవరూ ఆటంకం కలిగించినా వారు ఎంత ఉన్నత పదవుల్లో ఉన్న వారయినా కర్మ విడిచిపెట్టదని ఆ పాపానికి బలి కాక తప్పదని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని భక్తులు తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారు మరియు కమీషనర్ ఈ విషయంలో కల్పించుకొని భక్తుల మనోభావాలను కాపాడాలని శివాలయ భక్తులు కోరుకుంటున్నారు.

### రెడ్ ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానంపై
## వ్యాస రచన పోటీలు

**గుత్తి జనవరి 07 సూర్య న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రెడ్ ప్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి ఆధ్వర్యంలో రక్తదానంపై వ్యాసరచన పోటీలు




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి ఎం పి డి ఓ ప్రభాకర్ నాయక్ హాజరయ్యారు. ఎం పీ డి ఓ మాట్లాడుతూ 18 సంవత్సరాల దాటిన యువతి, యువకులు, ప్రతి మూడు నెలలకోసారి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వచ్చు, రక్తం ఇస్తే ఏమీ కాదు రక్తదానం చేయడం వల్ల బిపి, షుగరు, గుండెపోటు వచ్చే వ్యాధులు అవకాశం తగ్గుతాయని తెలిపారు.కార్యక్రమం అనంతరం వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుభాన్, ఉపాధ్యాయులు నాగరాజు ,రఘునాథ్, రెడ్ ప్లస్ సంస్థ కార్యదర్శి షేక్ మాఫిర్, సభ్యులు ,ఖాజా మైనుద్దీన్, మున్నా, రామకృష్ణ, హరికృష్ణ , సాయి, మురళీధర్ రెడ్డి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గులు తెలుగు సంస్కృతికి ప్రతీకలు
ఎస్.వీ.ఎల్ క్రాంతి కళాశాలలో ముగ్గుల పోటీలు

**కృష్ణా బ్యూరో జనవరి 07సూర్య న్యూస్ :** సంక్రాంతి ముగ్గులు తెలుగు సంస్కృతికి ప్రతీకలు అని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి





అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సతీమణి మండలి సాయి సుప్రియ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని ఎస్.వీ.ఎల్ క్రాంతి కళాశాలలో సంక్రాంతి పురస్కరించుకొని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులను మండలి సాయి సుప్రియ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ తిలకించి అభినందించారు. సంక్రాంతి సాంప్రదాయాలను నేటి విద్యార్థులకు మరింత చేరువ చేసేలా ముగ్గుల పోటీలు నిర్వహించిన కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమాన్ని ఎస్.వీ.ఎల్ క్రాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు దుట్టా వెంకట వసుమతి, ప్రిన్సిపాల్ ఎన్.వీ. నాగేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పర్యవేక్షించారు.

## నేడు ఎమ్మెల్యే రాక

**విడవలూరు జనవరి0 7 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నేడు విడవలూరు మండల సర్వసభ్య సమావేశానికి విచ్చేస్తున్నట్లు విడవలూరు మండల టిడిపి కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు చెప్పారు. ఆమె సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి నీ పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



### జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ను ప్రారంభించిన
## జిల్లా జాయింట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ


**గుత్తి జనవరి 07 సూర్య న్యూస్:** మున్సిపాలిటీలో గల అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను ప్రారంభించిన జెసి శివన్నారాయణ శర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది జిల్లా శాఖ కేంద్ర బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవానికి



అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో సురేఖ రాణి డీజీఎం లు సుఖదేవ్ బాబు మరియు రాంప్రసాద్, ఆప్కాబ్ డిపి డిఇఓ తేజస్విని డి సి ఓ అరుణకుమారి,నాబార్డ్ అధికారి అనురాధ ఏ డి సి సి బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది సొసైటీ ఆడిటర్స్ సొసైటీ సిబ్బంది గ్రామ సంఘాల లీడర్లు మరియు సంఘాల సభ్యులు అలాగే ఖాతాదారులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య


**జగ్గయ్యపేట జనవరి07 సూర్య న్యూస్ :** ఆర్టీసీ డిపో గ్రౌండ్ లో నూకల రవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును కమిటీ సభ్యులు ప్రారంభించారు.మంగళవారం జరిగిన ప్రారంభ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) టోర్నీని ప్రారంభించారు.అనంతరం కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కళ్యాణం కృష్ణారావు, కన్నెబోయిన రామలక్ష్మి,గింజుపల్లి వెంకటరావు,పేరం సైదేశ్వర రావు, షేక్ షాపు మరియు క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి లో అత్యుత్తమ ఫలితాలు సాదించాలి
డి.ఈ.ఓ ఏ.రవీందర్ రెడ్డి

**మహబూబాబాద్ జనవరి 07 సూర్య న్యూస్:** బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి సందర్శించి పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులే దాతలుగా మారి స్టడీ మెటీరియల్స్ ను డీఈఓ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు నాలుగు అంశాలను తప్పక పాటించాలని అవి 1) 100% హాజరు శాతం 2) సి పి టి(చాప్టర్ పార్ట్ టెస్ట్ ) యూనిట్ వారిగా పరీక్షలు రాయడం.3 ) లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్ సమర్థవంతంగా ప్రతి పాఠశాలలో నిర్వహించడం 4) ప్రతి ఉపాధ్యాయుడు విషయాల వారీగా విద్యార్థుల అందరిని దత్తత తీసుకోవడం పై అంశాలను ప్రతి పాఠశాలలో విధిగా పాటించాలని అన్నారు. ఎగ్జామినేషన్ ఈ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని ఉత్తమమైన ఫలితాలను సాధించాలని ప్రతి ఒక్కరూ పాస్ కావాలని అలాగే అత్యధిక మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు విషయాల వారిగా



ప్రతిరోజు పరీక్షలు నిర్వహించాలని, ఒక ప్రత్యేకమైన నోట్స్ పుస్తకంలో మెయింటెన్ చేయాలని విద్యార్థులు క్రమం తప్పకుండా ఈ రెండున్నర నెలలు విద్యార్థులు గ్రూప్ డిస్కస్ చేసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రతి చాప్టర్లో పట్టు సాధించే విధంగా ప్రతి పాఠశాల నుంచి 100% రిజల్ట్ తో పాటు అత్యధిక టెన్ బై టెన్ జి పి ఏ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఎంఈఓ దేవేంద్ర చారి,ఏ.ఎం.ఓ ఆజాద్, డి.సి.జి.ఓ విజయ కుమారి, ఉపాధ్యాయులు.. కె.బిక్షం, ధనుంజయ, లక్ష్మీనారాయణ, దస్తగిరి, రవీందర్, కొలిపాక శ్రీనివాస్, సుధాకర్, వి.శ్రీనివాస్, లక్ష్మయ్య,అరుణ శోభకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మా పొలాలకు వెళ్లేందుకు
# దారి కల్పించండి

**-తిమ్మడి గ్రామ ప్రజలు**



**చిలమత్తూరు జనవరి 07 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ తిమ్మాడిపల్లి గ్రామము సమీపమున జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో నుండి తిమ్మాడిపల్లి గ్రామము నుండి తిమ్మడిపల్లి గ్రామ పొలాలు దగ్గరకు పోవడానికి ముందు నుండి ప్లాను రోడ్డు కలదు. ఈ రోడ్డు ద్వారానే మాపొలాలకు ఎరువు బండ్లు పోవుటకు దారి కలదు. ఈ రోడ్డు తిమ్మాడిపల్లి నుండి మార్గానికుంట్ల వరకు ప్లానులో కలదు. అయితే ఈ రోడ్డును గ్రీన్ ఫీల్డ్ హైవే వారు ప్లానులో వున్న విధముగా కాకుండా వేరే చోట వేస్తున్నందున తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు రాక పోకలకు చాలా ఇబ్బందిగా వున్నందున తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలు హైవే పనులు చేయనియకుండా అడ్డు పడడంతో ఈ విషయం తెలుసుకొన్న వెంటనే హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పి.ఎ. శ్రీనివాసరావు , మండల కన్వీనర్ రంగారెడ్డి తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలను కలిసి అక్కడే వర్క్ చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే వారితో మాట్లాడి రోడ్డు పనులు ప్రస్తుతం నిలుపుదల చేసి ప్రజల అభ్యర్థన మేరకు ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయుటకు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళి ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే పి.ఎ. శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలుకు న్యాయం చేకూరేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పి.ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయు విధముగా నాశాయ శక్తుల కృషి చేస్తానని తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాక ఈ రోడ్డు విషయంలో మీకు ఏ సమస్యలు వచ్చిన యెడల నేను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళి మీసమస్యలు పరిష్కరిస్తానని రంగారెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ యునస్ బాబు, దేమతేపల్లి అంజినప్ప, కోడికొండ సర్పంచ్ బాలాజీ, కోడూరు మాజీ సర్పంచ్ సోము శేఖర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, కుమార స్వామి రెడ్డి, నల్లరాళ్ళపల్లి గంగాధర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, సెట్టిపల్లి వీఆర్వో రామాంజినేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అద్దె చెల్లించకుంటె షాపులు సీజ్ చేస్తాం

**డీఎస్ఓ భూపతి**



**ఆలూరు జనవరి 07 సూర్య న్యూస్ :** ఎల్లార్తి రోడ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పరిధిలో ఉన్న 6 షాపులకు అద్దె బకాయిలు చెల్లించకుంటే దుకాణాలు సీజ్ చేస్తామని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ భూపతి అన్నారు. మంగళవారం స్థానిక స్పోర్ట్స్ దుకాణాల సముదాయ వ్యాపారస్తుల తో ఆయన మాట్లాడారు. 6 దుకాణాల కు సంబంధించి రూ. 10 లక్షల వరకు అద్దె రావల్సి ఉందన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దుకాణదారులకు అద్దె చెల్లించాలని లేనిపక్షంలో దుకాణాలను సీజ్ చేస్తామని యజమానులకు తెలిపారు .

## వేదాద్రి దేవాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



**జగ్గయ్యపేట జనవరి07 సూర్య న్యూస్** పావన కృష్ణానది తీరంలో వేంచేసియున్న వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు కావలసిన మాస్టర్ ప్లాన్ సిద్దం చేయడంకోసం మంగళవారం ఆంధ్రప్రదేశ్, దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్, శేఖర్, ఇంజనీరింగ్ విభాగం వారు దేవాలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు.త్వరలో మాస్టర్ ప్లాన్ తయారు చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు వారి తరుపున పి రాంప్రసాద్ పాల్గొన్నారని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

## నంద్యాల రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని
# ప్రారంభించిన మంత్రి ఫరూక్

**నంద్యాల టౌన్ జనవరి 07 సూర్య న్యూస్** జనాభా ప్రాతిపదికన మేరకు నంద్యాల అర్బన్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సత్వర రెవెన్యూ సర్వీసుల సౌలభ్యం కొరకు రెండు



భాగాలుగా విభజించి రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం స్థానిక అర్బన్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటైన రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం జిల్లా కేంద్రమైన తర్వాత జనాభా అధికమైన నేపథ్యంలో రూరల్, అర్బన్ మండలాలుగా విభజించి ప్రజలకు రెవెన్యూ సర్వీసులను సరళీతరం చేసేందుకు రూరల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో నంద్యాల పట్టణ కేంద్రంలో అనేక మంది మేధావులు, అధికారులు పనిచేసి అభివృద్ధి చేశారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి అన్ని కార్యాలయాలు ఒకే ప్రదేశానికి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాకు మంచి పేరు ఉందని ప్రజలు, అధికారులు సహకరించి జిల్లాను అభివృద్ధి చేయాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అనంతరం మండల కార్యాలయ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్య సాధనలో భాగస్వామ్యులవుదాం - ఎంపీడీఓ గిడ్డయ్య

### కిషోరాలు ప్రకాశమానంగా వికసించాలి -సీడీపీఓ ప్రదీప
### బాల్య వివాహాలను అరికడదాం - ఏపీఎం స్వర్ణలత
### నవజాత శిశువులే నవ సమాజ నిర్మాతలు - సూపర్వైజర్ సుహాసిని
### ఆడపిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అంటూ వక్తల ఉపోద్ఘాతాలు

**చిన్నగొట్టిగల్లు జనవరి 07 సూర్యన్యూస్ :** కిశోర బాలికల వికాశ లక్ష్య సాధనలో మనమందరం భాగస్వామ్యం కావాలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు సమావేశ మందిరాన సిడిపిఓ ప్రదీప ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రదీప మాట్లాడుతూ కిశోర బాలికలు మానవ జాతి మనుగ డలకు మూలధనమని, అలాంటి బాలికలు సమాజంలో గొప్పగా వికసించేలా వెలుగొందాలని కోరారు. వెలుగు ఏపిఎం స్వర్ణలత మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. 18 ఏండ్లు నిండిన మహిళలు మానసికంగానూ, శారీరకంగానూ దృఢంగా ఉంటారని అన్నారు. బాల్య వివాహాలతో మహిళలు అనారోగ్యం పాలై అర్ధాంతరంగా తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటారని ఆమె తన ఆందోళనను వ్యక్తం చేశారు.బాల్య వివాహల పట్ల ఉన్న అనర్థాలను గురించి వివరించారు. భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు ఋతుక్రమణ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి తమ ఆరోగ్యాన్ని






సంరక్షించుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ తల్లిదండ్రులు లింగ వివక్షతతో భ్రూణ హత్యలను మానుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. బాలికలపై సాంకేతిక పరిజ్ఞానం చూపెడుతున్న దుష్ప్రభావాన్ని గురించి క్షుణ్ణంగా వివరించారు. మాదక ద్రవ్యాల ప్రభావం తో , బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను పూర్తిగా అరికట్టేలా ఫోక్స్ వంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నవజాత శిశువులే రేపటి నవ సమాజ నిర్మాతలని అలాంటి వారిని ఆదరించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. బాలికల సంరక్షణ పై కళాకారుల బృందం వెంకట రమణ, నాగరాజమ్మ, సహదేవయ్య లు పాటలతో అలరించారు . ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ జ్యోతి, ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి, ఎంఈఓ గోపీనాథ్,సూపెర్వైజర్ భారతి,ఎన్ జి ఓ సుధాకర్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు మంగమ్మ, మహేశ్వరి, శోభ రాణి, శోభ, బయమ్మ, నరసమ్మ,కిరణ్మయి ఆశ వర్కర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు అభివృద్ధి కోసం కృషి చేయాలి

**పారిశ్రామికవేత్త రాజా గౌడ్**



**ఆలూరు జనవరి 07 సూర్య న్యూస్ :** జిల్లా లోనే వెనుక బడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేయాలని పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజినేయులు ను పారిశ్రామికవేత తెదేపా నేత రాజా గౌడ్ కోరారు మంగళవారం సొంత గ్రామమైన ఆలూరు కు వచ్చిన రామాంజినేయులు ను ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకగా కలసి శాలువా పూలమాలతో సత్కరించారు. అలాగే పత్తికొండ డి.ఎస్.పి వెంకట రామయ్య కలసి నియోజకవర్గం లో ఆసాంఘిక కార్యకలాపాలు. మట్కా, పేకాట, గంజాయి, రౌడీయిజం లేకుండా చూడాలని డిఎస్పి ని కోరారు ఈ కార్యక్రమం లో అటికేలగుండు సూరి,దుర్గాప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల ఉజ్వలమైన ఆరోగ్యవంతమైన
# భవిష్యత్తుకి కిషోర వికాసం కార్యక్రమం

**బుక్కరాయసముద్రం జనవరి 07 సూర్య న్యూస్:** మండల కేంద్రం వెలుగు ఆఫీస్ నందు కిషోర వికాసం ఒక రోజు శిక్షణ తరగతి ఆడపిల్లల ఉజ్వలమైన అరోగ్యవంతమైన భవిష్యతుకి కిశోరి వికాసం కార్యక్రమం పునః ప్రారంభించడం జరిగింది. ఇందులో రక్తహీనత, పౌష్ఠికాహారం, విద్య, వృత్తి, ఆరోగ్యం, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ వంటి అంశాలగురించి సచివాల య సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ - ఏఎన్ఎం , మహిళా పోలీస్ ఏ డబ్ల్యు డబ్ల్యు , స్కూల్ హెచ్ఎం లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే గ్రామ స్థాయిలో వీరు కిశోరి బాలికలతో కమిటీ చేయడం జరుగుతుంది తెలిపారు .ఈ కార్యక్రమానికి సీడీపీవో శ్రీమతి ఉమా శంకరమ్మ, అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా వనాజం అక్కమ్మ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హాజరు అయ్యారు మరియు డాక్టర్ బి ఎన్ శ్రీదేవీ, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎన్ ఆర్ ఎల్ 4 నార్పల సీడీపీఓ ఎమ్ భారతి, హాజరు అయ్యారు మండల అధికారులు ఎంపిడిఓ సాల్మన్, ఈ ఓ ఆర్డి సదాశివ, ఎంఇఓ నమిధ, సీఐ బి కరుణాకర్, సిహెచ్ఓ మోహన్, ఏపీఎం నారాయణ స్వామి, సీఎఫ్ఎస్ శివారెడ్డి, ఐసీడీఎస్ కుమారి, హేమలత, నాగమణి హాజరు అయ్యారు సచివాలయం నుంచి వెల్ఫేర్ ఆఫీసర్ , ఏ ఎన్ ఎం లు మహిళా పోలీసు లు హెడ్ మాస్టర్లు ,ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.



# కనబడుటలేదు....!



**గుంతకల్లు జనవరి 07 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని మోదీనాబాద్ కు చెందిన ఉరుకుందమ్మా మరియు దిలీప్ దంపతుల వీరి కుమారుడైన బెలగల్ రాహుల్ 13 సం.పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ బాయ్స్ హై స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు. రాహుల్ స్కూలుకు సరిగా వెళ్లడం లేదని తల్లి మందలించడంతో రాహుల్ స్కూలుకు వెళతానని ఇంట్లో చెప్పి అదే వీధికి చెందిన తన స్నేహితుడైన పరశురాముడు 10 సం తో కలిసి ఎక్కడికో వెళ్ళిపోయి తప్పిపోయారని తల్లిదండ్రులు పిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు మరియు గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ వారు అబ్బాయిల ఆచూకీ కోసం గాలిస్తున్నామని తెలియజేశారు. ఈ అబ్బాయిలు ఇద్దరూ ఎక్కడైనా కనబడితే గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీసు వారికి ఈ ఫోన్ నెంబర్ కు 94407 96821 సమాచారం ఇవ్వాలని సీఐ బి.మనోహర్ తెలియజేశారు.

## రెవిన్యూ సదస్సుల ద్వారానే
# సమస్యల పరిష్కారం...

**తహసిల్దార్ సౌజన్య లక్ష్మి**

**హిందూపురం జనవరి 07 సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గ పరిధిలోని మానేంపల్లి గ్రామంలో తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు మంగళవారం




నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ గ్రామం లోని సమస్యలు రెవెన్యూ సదస్సులు ద్వారానే పరిష్కరించుకోవచ్చని ఆమె తెలియజేశారు. మానేంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా 20 అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇందులో హౌసింగ్ కు సంబంధించి తొమ్మిది అప్లికేషన్లు, క్యాస్ట్ సర్టిఫికెట్ కోరకు రెండు అప్లికేషన్లు, ఆదాయ సర్టిఫికెట్ల కోసం రెండు అప్లికేషన్లు,సర్వేకు సంబంధించి రెండు అప్లికేషన్లు, వన్ బి కి సంబంధించి ఒక అప్లికేషన్, ఆర్ ఓ ఆర్ రెండు అప్లికేషన్లు వచ్చినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఆర్ఐ ప్రమీలమ్మ, స్థానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు దేఖాతర్...పట్టు బట్టి..కక్ష కట్టి రోడ్డు నిర్మాణం పూర్తి

### పట్టా భూమి అని తేల్చినా పట్టించుకోని మున్సిపల్, రెవెన్యూ అధికారులు
### హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి మరీ రోడ్డు నిర్మాణం పూర్తిచేసిన వైనం









**పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్** కేంద్రంలోని వైసీపీ నాయకుల విలువైన భూమిపై పట్టుబట్టి, కక్షకట్టి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం పట్టాభూమిలో సీసీ రోడ్డు వేయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆది ప్రభుత్వ భూమి కాదు పట్టా భూమి అని గత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తేల్చినా, ప్రస్తుత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మాత్రం హైకోర్టు ఆదేశాలు బేఖాతర్ చేస్తూ నియంత పోకడతో ఆఘమేఘాల మీద సీసీ రోడ్డు వేయించారు. పట్టణంలో ఈ విషయం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే మడకశిర రోడ్డులో సర్వేనెంబర్ 681లో 15 సెంట్ల స్థలం స్థానిక వైసీపీ కౌన్సిలర్ పుష్పం సుధాకరరెడ్డి, మాజీ వైఎసార్ సిపి కన్వీనర్ శ్రీకాంతరెడ్డి, రాజశేఖరరెడ్డి లకు చెందినది. అయితే ఈ స్థలంలో గతంలో కోనాపురంకు దారి వుండేదని ఓ. వైద్యునితో పాటు మరి కొందరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులకు ఆర్జీ ఇచ్చిందే తడువు ఆఘమేఘాల మీద కమీషనర్ స్థలాన్ని సర్వే చేయాలని తహసీల్దార్ శ్రీధర్ కు లిఖిత పూర్వకంగ తెలియజేసాడు దీంతో తహసీల్దార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన సర్వేయర్ శ్రీనివాసరావు ఆర్. భాస్కరరెడ్డిలు అడ్డదిడ్డంగా రోడ్డుకు మార్కింగ్ ఇచ్చేసారు. ఎలాంటి స్కెచ్ కానీ లిఖిత పూర్వకంగా రోడ్డు అని తెలియ పడచకనే రోడ్డుకు మార్గం సుగమమం చేసారు.రాజకీయ ప్రభావం అధికం కావడంతో ఉదయం తాడిపత్రికి చెందిన కాంట్రాక్టర్ ధనుంజయనాయుడు, పెద్దఎత్తున కూలీలు, హాట్ మిక్సింగ్ లారీలు, రోడ్ రోలర్ సర్వే నెంబర్ 681లోని వైఎసార్ సిపి నాయకులస్థలంలోకి చేరుకుని అఘమేఘాల మీద సీసీ రోడ్డును పూర్తి చేసారు.ఎస్టిమేషన్ వివరాలు తదితర వివరాలను విలేఖరులు కాంట్రాక్టర్ ను ఆరా తీయగా మున్సిపల్ అధికారులు చెప్పడంతో ఆ మేరకు రోడ్డు వేస్తున్నానని మిగిలిన విషయాలు తనకు తెలియదన్నారు. పనులు జరిగిన ప్రాంతంలో ఇంజనీర్లు కాని ఇతర అధికారులు ఎవరూ కనిపించకపోవడం విశేషం. రోడ్డు. నిర్మాణాన్ని పరిశీలించడానికి వచ్చిన పలువురు ప్రజలు ఇదేం రోడ్డు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదంతా వైసీపీ నాయకులను ఇబ్బంది పెట్టడానికే అని విమర్శించారు.

సూర్య

బుధవారం 09 జనవరి, 2025

## మీ రక్తదానం మరొకరికి మీరు చేసే ప్రాణదానం

**18 నెలల బాబుకి రక్తం ఇచ్చిన షేక్షావలి**




**గుంతకల్లు జనవరి 07 సూర్య న్యూస్ :** పట్టణంలోని రైల్వే హాస్పిటల్ నందు 18 నెలల బాబుకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెం డ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా రక్తదాత బి పాజిటివ్ షేక్షావలి కి సమాచారం ఇవ్వగా అతను ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంకు వచ్చి రక్తదానం చేశాడు సకాలంలో స్పందించిన బి పాజిటివ్ రక్తదాతకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. షేక్షావలి ఈరోజుతో తొమ్మిదో సారి రక్తదానం చేశాడు.

## హైవేలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి:ఎస్ ఫ్ ఐ

**హిందూపురం జనవరి 07 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం చోళసముద్రం ఉన్నత పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోమంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ లేపాక్షి మండల కార్యదర్శి నందీశ్ మాట్లాడుతూ నిన్నటి రోజు చోళసముద్రం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి రోడ్డు ప్రమాదం జరిగింది పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని కనుక పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించడం ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతుందన్నారు కనుక ఇప్పటికైనా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటే పాఠశాల ఎదురుగా ప్రధాన రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలొ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నితిన్, లోకేష్,అశ్వర్త , నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

# అకస్మిక తనిఖీ

**మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించండి**

**విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే**

**స్థానిక ప్రజాప్రతినిధులు సమీప పాఠశాలలును పర్యవేక్షించాలి**

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కోవూరు జనవరి 07 సూర్య న్యూస్** ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజనం అమ్మ చేతి వంటను తలపించేలా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆమె మంగళవారం నాడు కోవూరు మండలంలోని సాలు చింతల గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆమె పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆమె స్వాహస్థాలతో భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. శుచి శుభ్రత పాటించాలని ఆమె మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహంకారంగా ప్రభుత్వం కోట్లాది రూపాలు హెచ్చించి మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత విషయంలో రాజీపడితే సహించేది లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ,బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ గంటలమ్మా అమ్మవారి వార్షికోత్సవాలకు**

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు, కంబాల శ్రీనివాసరావు**

## 25,000 వేలు రూపాయలు విరాళం

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 07సూర్య న్యూస్:** కోరుకొండ గ్రామంలోని శ్రీ గంటాలమ్మ అమ్మవారి 21వ వారోత్సవాలు, సంక్రాంతి జాతర సంబరాలను ఈ నెల 13



తేదీ నుంచి 16 తేదీ వరకు నాలుగు రోజులు పాటు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. అమ్మవారి వారోత్సవాలకు విరాళం కోసం ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావును కోరగా స్పందించిన ఆయన అమ్మవారి వారోత్సవాలు, సంక్రాంతి జాతర సంబరాలు, అన్న సంతర్పణ నిమిత్తం 1,25,000 రూపాయలు భారీ విరాళం ప్రకటించారు. ఇందులో భాగంగా తొలిత 25,000 వేలు రూపాయల నగదును సోమవారం రాత్రి గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులను అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి కోట్ల రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. నిత్యం తమ వద్దకు వచ్చే అనేక మందికి సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్నదొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, మందపాటి సతీష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు సీతారాముడు, వెంకట సాయికుమార్, నరసింహామూర్తి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వెలుగు జాతీయ దినపత్రికను ఆవిష్కరించిన సిఐ ఈరన్న







**యాడికి జనవరి 07 సూర్య న్యూస్** మండలంలోని పోలీస్ స్టేషన్ లో యాడికి సీఐ ఈరన్న, ఎస్ఐ రమణ. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు. కానిస్టేబుల్ పవన్ కుమార్ రెడ్డి. సూర్య వెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఈరన్న మాట్లాడుతూ సూర్య వెలుగు జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు చేరువతోందన్నారు. సూర్య వెలుగు జాతీయ దినపత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని కోనియాడారు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, ప్రజా సమస్యలను, నిత్యం అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిత్యం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి శ్రేయస్సు కోసం సూర్య వెలుగు జాతీయ దినపత్రిక విలేకరులందరూ శ్రమిస్తున్నారని ఈరన్న తెలియజేశారు. అనంతరం యాడికి సచివాలయం 1 వెల్ఫేర్ ఇంద్రసేనారెడ్డి , డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్ .మహిళా పోలీస్ శిరీష విలేజ్ సర్వేయరు సాయి లీల సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య వెలుగు జాతీయ దినపత్రిక తాడిపత్రి ఇంచార్జ్ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, శుభోదయం రిపోర్టర్ బండారు బాలకృష్ణ, అక్షర విలేఖరి దూదేకుల హుస్సేన్ భాష, యువతరం రిపోర్టర్ బండారు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఓట్ల జాబితా...

## పబ్లికేషన్ చేసిన తాసిల్దార్

**పెడన జనవరి 07 సూర్య న్యూస్:** ఉమ్మడి కృష్ణ ,గుంటూరు జిల్లాల పట్టబద్రుల శాసనమండలి ఎన్నికలకు పట్టభద్రుల ఓటర్ల జాబితా ను తాసిల్దార్ కే అనిల్ కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఎం నరసింహ రావు సోమవారం పబ్లికేషన్ చేశారు. అన్ని గ్రామాల వీఆర్వోలకు ఓటరు జాబితాను అందజేశారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలికి మార్చిలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పెడన నియోజకవర్గం లో నాలుగు మండలాల్లోనూ పెడన పట్నంలోని కలిపి 4465 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. సాధారణ ఎన్నికల ఓటర్లు నియోజవర్గం మొత్తం 1,67,474 ఉండగా దానిలో పురుషులు 82,923 మంది, మహిళలు 84,551 మంది ఉన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో నమోదు చేసుకున్న వాళ్లు నియోజకవర్గంలోనే నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీ కూడా కలుపుకొని 4465 మంది మాత్రమే ఓటర్లు ఉండటం గమనార్హం. సాధారణ ఎన్నికల్లో ఉన్నంత ఉత్సాహం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు లేకపోవడం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వాళ్ళు 4465 మంది ఉండటం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గూడూరు మండలంలో 941 మంది నమోదు చేసుకోక వారిలో పురుషులు 572, మహిళలు 369 మంది ఉన్నారు. పెడన మండలంలో ను, మున్సిపాలిటీలోనూ కలిపి 1390 మంది నమోదు చేసుకోగా వారిలో 813 పురుషులు, 577 మంది మహిళలు ఉన్నారు. అలాగే బంటుమిల్లి మండలంలో 1320 మంది ఉండగా వారిలో 833 మంది పురుషులు, 487 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే కృత్తివెన్ను మండలంలో 834 మంది ఓటర్లు ఉండగా వారిలో 538 మంది పురుషులు, 275 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ మొత్తంగా 2756 మంది పురుష వాటర్ లో ఉండగా, 1709 మహిళా ఓటర్లు ఉన్నారు. సాధారణ వాటర్ జాబితా ప్రకారం చూసుకుంటే సుమారు 40 రెట్లు ఓటర్లు ఉన్నారు. గతంతో పోల్చుకుంటే1000 అదనంగా నమోదయినట్లు పట్టబుద్రుల వాటర్లలో ఇంకా చైతన్యం రావాలని కొంతమంది రాజకీయ నాయకులు తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నారు. నమోదు చేసుకోవటానికి కూడా ముందుకు రావట్లేదని మూడు నెలల నుంచి ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన నమోదు చేసుకోవడానికి ముందుకు రా పోవటంతో రాజకీయ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు.

## విశాఖపట్నం జిల్లాకు హౌసింగ్ నిర్మాణ ఇసుక సరఫరా

**కుమారదేవరం రిచ్ ను సందర్శించిన జెసి చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం /కొవ్వూరు జనవరి 07 సూర్య న్యూస్:** విశాఖపట్నం జిల్లాకు చెంది హౌసింగ్ నిర్మాణ కార్యక్రమం కు ఇసుక సరఫరా చేసేందుకు కుమారదేవరం రిచ్ ను



కేటాయించడం జరిగిందనీ, క్షేత్ర స్థాయిలో సరఫరా విధానం పరిశీలించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ మరింత మెరుగ్గా నిర్వహించాలని బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు జెసి సూచించారు. త్వరలో మరో 16 ఒపెన్ రిచెస్ ద్వారా 77 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైన్స్ అండ్ జువలిజికల్ అధికారి డి .ఫణి భూషణ్ రెడ్డి, కొవ్వూరు తహసిల్దార్ దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలను జయప్రదం చేయండి.సిపిఐ

**మహానంది జనవరి0 7 సూర్య న్యూస్** మహానంది మండలం అబ్బిపురం గ్రామంలోని గిరిజన కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న,సిపిఐ మండల కార్యదర్శి సామేలు తెలిపారు. మంగళవారం వారు




మాట్లాడుతూ..ముగ్గులు పోటీలకు ముఖ్య అతిధులుగా, అధికారులు, నాయకులు పాల్గొంటారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 కాన్పూర్ నగరంలో ఆవిర్భావించి 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. వంద సంవత్సరాల కాలంలో దేశం, రాష్ట్రంలో ప్రజా సమస్యలు, లక్షలాది ఎకరాలు, భూములను, భూ పోరాటాల ద్వారా ప్రజలకు పంచి పెట్టిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ దేనని అన్నారు. అటువంటి చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ లోని ప్రజాసంఘమే ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా, రైతు సమస్యలపై అలుపెరిగిన పోరాటం చేసిన చరిత్ర ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి గురుమూర్తి, సిపిఐ నాయకులు సి. శ్రీనివాసులు దస్తగిరి, వలి పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేసేందుకు

## అందరూ సమాయత్తం కావాలి

**: ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 07సూర్య న్యూస్ :** ఈ నెల 8 వ తేదీన విశాఖ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతం చేసేందుకు అందరూ సమాయత్తం కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన




నేపథ్యంలో యలమంచలి నియోజకవర్గం ఇంచార్జ్ గా నియమితులైన ఎమ్మెల్యే సత్యానందరావు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తో కలిసి ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో ఏపీ జెన్ కో గ్రీన్ హైడ్రోజన్ హబ్ వర్చువల్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి విశాఖపర్యటన ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. యలమంచలి నియోజకవర్గంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో వేల మందికి ఉపాధి లభిస్తుందని అది ఎన్డీయే ప్రభుత్వం ద్వారా సాధ్యమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రంలో ఇటువంటి ప్రాజెక్టులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాలో తొమ్మిది డిసిల్టేషన్ పాయింట్లు వద్ద...

# 6,47,252 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటు

**ఆరు సెమీ మెకన్రైజ్డ్ రిచెస్ 77 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక**

**అందుబాటులో తీసుకొని రావడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 07సూర్య న్యూస్:** సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకి, ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు చేపట్టడం కోసం , ఇతర జిల్లాలకు డిమాండ్ కు అనుసరించి ఇసుక సరఫరా విధానం లో మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 9 డిసిల్టేషన్ పాయింట్లు వద్ద 6,47,252 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచామని, ఇందుకు 115 బోట్స్ మ్యాన్ సొసైటి లకు కాల పరిమితితో కూడిన అనుమతులు జారీ చేశామని తెలిపారు. ఆలోగా వారు ఇసుక సరఫరా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఖచ్చితంగా బోట్స్ మ్యాన్ సొసైటి లు మార్గదర్శకాలు పాటించేలా చూడాలనీ, రవాణా వ్యవస్థ నేపథ్యంలో ర్యాంపు ల వద్ద అనువైన వాతావరణం కల్పించడం సంబంధిత ఏజెన్సీ లే తీసుకోవాలని ఆదేశించారు. చట్టబద్ధమైన అనుమతులతో కూడిన 10 సెమీ మెకాన్రైజెడ్ ఒపెన్ రిచెస్ ద్వారా 57,82,950 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉండేలా పబ్లిక్ హియరింగ్ చేపట్టాలని, అందుకు అనుగుణంగా టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. కొత్తగా గుర్తించిన కడియం – వేమగిరి , పెరవలి – తిపర్రు ఏ అండ్ బి, నిడదవోలు – జీడిగుంట ఏ అండ్ బి , పందలపర్రు నమూనా ప్లాన్ తయారు చేసి టెండర్ ప్రక్రియ



చేపట్టాలన్నారు. పడవల ద్వారా నడపడానికి ఫోర్ షోర్ ప్రాంతం దాటి డి సిల్టేషన్ కోసం అవకాశం ఉన్న రీచ్ లను చైనేజ్ ను అనుసరించి ర్యాంపు పాయింట్స్ గోదావరీ హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్తించిన వాటిపై తగిన అనుమతులు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఈ ఈ (ఇరిగేషన్ రివర్ కన్సర్వేటరీ) ఆర్ కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి బి వి గిరి, ఇన్చార్జి డిపివో ఎమ్. నాగలత లు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నేడు డాక్టర్ స్వర్గీయ సాయి కాళేశ్వర్ జయంతి



**పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్** మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మికవేత్త షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ స్వర్గీయ సాయి కాళేశ్వర్ 52 వ జయంతి సందర్భంగా వృద్ధులకు కంటి,చెవి,ఇలా అన్ని వ్యాధులకు విదేశాల వైద్య నిపుణుల ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు
# రూ.3 లక్షల నష్ట పరిహారం

**మణుగూరు జనవరి 07 సూర్య న్యూస్:** తీసుకున్న రుణం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో రుణం ఇచ్చిన వ్యక్తి చెక్ బౌన్స్ తో కోర్టును ఆశ్రయించగా, మంగళవారం పూర్వాపరాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభపు సూరి రెడ్డి ఆరు నెలల జైలు శిక్షతో పాటు మూడు లక్షల నష్ట పరిహారం విధించారు. వివరాలిలా ఉన్నాయి. 2020లో మణుగూరు అశోక్ నగర్ కు చెందిన కంకటాల నాగ వెంకట శ్రీనివాస్ బాయి కూనవరం నకు చెందిన మహ్మద్ ముత్తుజా కు రూ.3లక్షలు రుణం ఇచ్చాడు. అందుకు గాను తీసుకున్న చెక్కును శ్రీనివాస్ బ్యాంక్ లో జమ చేయగా, బౌన్స్ అయింది. దీంతో బాధితుడు కోర్టులో కేసు దాఖలు చేయగా, సాక్షాధారాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభపు సూరి రెడ్డి మహ్మద్ ముత్తుజా కి రూ. 3లక్షల నష్ట పరిహారం విధించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నెల వ్యవధిలో 3 లక్షల నగదు కట్టని పక్షంలో మరో నెల కాలం జైలు శిక్షను అదనంగా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఫిర్యాదిదారుని తరుపున న్యాయవాదులు ఎస్వీ రమణారెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సీహెచ్. గురు కృష్ణలు వాదించారు.



## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

**ఆత్రేయపురం జనవరి 07సూర్య న్యూస్:** మహిళ అదృశ్యంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. ఎస్సై రాము తెలిపిన వివరాలు ప్రకారం,ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన జెట్టం జ్యోతిర్మయి, వయసు 20 సంవత్సరాలు, మూడు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఒక సంవత్సరం కాపురం చేసిన తర్వాత విడిపోయి విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరంలో కుట్టు మిషన్ నేర్చుకోవడానికి వెళుతూ ఉంది. ఎప్పటి లాగానే 5 తారీకు ఆదివారం ఉదయం ధవలేశ్వరం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో. అప్పటినుండి కనిపించకుండా పోయిన మహిళ యొక్క అన్నగారు సతీష్ కుమార్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ తెలియక పోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్. రాము తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన
# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**బుక్కరాయసముద్రం జనవరి 07 సూర్య న్యూస్.** బుక్కరాయసముద్రం మండలం కేంద్రంలోని దండువారిపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుకమ్మ మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గ్రామస్తులతో కూర్చుని కాసేపు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన
# పరిమళ వెంకటేష్




**హిందూపురంజనవరి 07సూర్య న్యూస్** విజయవాడ బిసి కార్పొరేషన్ భవన్ లో సోమవారం జరిగిన రాష్ట్ర కురుబ వెల్ఫేర్ డెవలప్మెంట్ - ఫైనాన్సియల్ కార్పొరేషన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.పరిమళవెంకటేశ్ పాల్గొని పదవీ బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ల ప్రమాణ ప్రమాణస్వీకారోత్సవములో ఆమె పాల్గొని బాధ్యతాయుతంగా కురుబ సామాజిక వర్గ ప్రజలకు సేవలు అందిస్తానని ప్రమాణం చేశారు.అనంతరం తన చాంబర్ లో అధికారుల సమక్షంలో సంతకాలు చేసి పూర్తి బాధ్యతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కె.ఏ.వెంకటేశ్,పలువురు డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం

**మీ భూమి - మీ హక్కు ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు**

**గుంతకల్లు జనవరి 07 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండలం గుండాల తాండ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు వాసగిరి మణికంఠ , టిడిపి గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా భూమి సంబంధించిన సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మీ అభివృద్ధి కోసం మీ సంక్షేమ కోసం మీ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రజల వద్ద నుండి 15 అర్జీలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గుండాల తాండ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# సంక్రాంతి పండుగలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు హెచ్చరిక**

**కోనసీమ జిల్లా బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్:** జిల్లా ప్రజలు అందరు సంక్రాంతి పండుగను ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకుండ సంస్కృతి, సాంప్రదాయ బద్ధంగా ఆహ్లాదకరమైన వాతావణం లో జరుపు కోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కోరారు. కోడిపందాలు, పేకాట, గుండాట ఆడుట మరియు నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్యా నేరం అని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని రైతులు గాని మరే ఇతర భూయజమానులు గాని వారి యొక్క స్థలములలో కోడిపందాలు గాని, గుండాట, పేకాట, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుటకు అనుమతి లేదన్నారు . అలా అనుమతించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కోడి కత్తులు కట్టేవారిపైనా, పందాలు నిర్వహించే వారిపైన మరియు గుండాట నిర్వాహకుల పైన చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బైండోవర్ చేయబడిన వారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీ ప్రాంతంలో లేదా గ్రామములో కోడిపందాలు, గుండాట, పేకాట, స్థలాలు పొలాలు, కత్తులు కట్టేవాళ్ళు, పందెపు కోళ్ల పెంపకందారులు గురించి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్సై, సీఐ, డిఎస్పి కు లేదా 112 లేదా ఎస్పీ కంట్రోల్ రూమ్ అమలాపురం సెల్ 8143792101 నంబర్లకు సమాచారాన్ని అందించి పోలీసు లకు సహకరించాలని కోరారు. రాష్ట్ర హైకోర్ట్ మార్గదర్శకాల మేరకు సంబందిత పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్, మండల తహసిల్దార్ మరియు జంతు హింస నిరోధక స్వచ్ఛంద సభ్యులతో మండల స్థాయి సంయుక్త తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు బృందాలు గ్రామాలలో పర్యటించి కోడిపందాలు, గుండాట, పేకాట, స్థలాలు,పొలాలు, కత్తులు కట్టేవాళ్ళు యొక్క వివిరాలు సేకరించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రతీ పోలీస్ స్టేషన్ పరిదిలో గ్రామ స్థాయిలో సంబంధిత పోలీస్ అధికారులు వారి వారి పరిదిలో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి, వాటి స్థానంలో ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు, కబడ్డీ ఇతర ఆటలపోటీలు నిర్వహించు కొనుటకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు తగు సూచనలు జారీ చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే ప్రత్యేక బృందాలను నియమించి నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపైన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపైన, బహిరంగ ప్రదేశాలలో అల్లర్లు చేసేవారిపైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.



## అవార్డు గ్రహీత శ్రీవిద్యకు వెల్లువెత్తిన
# అభినందనలు

**వైద్య రంగానికి విశిష్ట సేవలు అందించిన శ్రీవిద్యకు ఘన సన్మానం**

**చిన్నగొట్టిగల్లు జనవరి 07 సూర్య న్యూస్:** ఎర్రవారిపాలెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న శ్రీవిద్య విశిష్ట సేవలకు ప్రభుత్వం అవార్డు ఆమెకు అందించింది. మంగళవారం అవార్డు గ్రహీత శ్రీవిద్యను వైద్య సిబ్బంది, కోర్ సంస్థ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలియజేశారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ శ్రీవిద్య వైద్యరంగంలో ల్యాబ్ టెక్నీషియన్ గా రోగులకు ఉత్తమ సేవలను అందిస్తున్నదని అన్నారు. శ్రీవిద్య విశిష్ట సేవలు పలువురికి ఆదర్శప్రాయమని ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. అనంతరం ఆమెకు శాలువాలను కప్పి పుష్పగుచ్చాలతో తమ అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కళ్యాణ్ కుమార్,లీనా కుమారి, కోర్ సంస్థ ప్రతినిధులు విజయలక్ష్మి, హాసిని, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా
# అదనపు గదులు నిర్మించి ఇస్తా

**లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్**

**హిందూపురం జనవరి 07సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ఓరియంటల్ జిల్లా ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షా సమయానికల్లా విద్యార్థులకు ఉపయోగపడే విదంగా అదనపు గదులు మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ తెలిపారు. ఎన్నో రోజులుగా ఆ గది కూలడానికి సిద్ధంగా ఉండడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్న షెడ్డును నూతనంగా నిర్మించే వాళ్ళని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చైర్మన్ దృష్టి కి తీసుకెళ్లడంతో దీనిపై స్పందించిన ఆయన పాఠశాలను సందర్శించి ఆ అదనపు గదులు నిర్మాణానికి అయ్యే ఖర్చును కాంట్రాక్టర్ ద్వారా తెలుసుకొని పూర్తి చేస్తామన్నారు. అయితే ఈ గదులు నిర్మాణ పనులకు లక్ష 25 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. సౌకర్యం కోసం తమ తల్లి ఆశీస్సులతో కరణం రమామని ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కారణం రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పంట భీమాతోనే రైతులకు ధీమా

**పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రభుత్వ**

**సబ్సిడీలపై రైతులకు విస్తృత అవగాహన**

**వ్యవసాయ శాఖ అధికారి- ఏవో ధనలక్ష్మి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 07 సూర్య న్యూస్** పంట బీమాలతోనే రైతులకు ధీమానని చిన్నగొట్టిగల్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం ఏవో ధనలక్ష్మి ఆధ్వర్యంలో దిగవూరు, ఎగవూరు పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ధనలక్ష్మి మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు ప్రభుత్వం అందించే సహాయ సబ్సిడీలను పొందే రైతులు తప్పనిసరిగా ఈ - పంటల బీమాను నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో వివిఏ దీప రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్
# జన్మదిన వేడుకలు


**హిందూపురం జనవరి 7 సూర్య న్యూస్** స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు తన స్వగృహంలో మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు.జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి వివిధ పార్టీల నాయకులు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిఎస్ విద్యాసాగర్ ఆయన చైర్మన్ గా వున్నప్పటి నుంచి ఇప్పటి దాకా అనేకమైనటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యంగా పేద విద్యార్థులకు పల్లెల నుంచి చదువు కోసం వచ్చే వారికి వారి సొంత బస్సులలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులుఇచ్చి విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో దోహదపడ్డారన్నారు. అంతేకాకుండా బడుగు, బలహీన వర్గాలకు, దేవాలయాల నిర్మాణాలకు తనవంతు సహాయ సహకారాలు అందించడంలో ముందజలో వున్నారన్నారు. అదేవిధంగా రక్తదానం చేయడంలో అందరిని బలో పేతం చేస్తూ తాను కూడా చాలా సార్లు రక్తదానం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అనిపించుకున్నారని ఇలాంటి సేవా సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షణీయమని ఇలాంటి నాయకుడు ఎన్నో పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అదేవిదంగా అయన అభిమానులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయన అభిమానులు, నాయకులు, ప్రముఖులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వ్యక్తులకు మేలు చేమత్చడానికి రోడ్డు నిర్మాణం

**విలేకరుల సమావేశంలో వైయస్సార్సీపి నాయకులు వెల్లడి**

**పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ప్రైవేటు వ్యక్తులకు మేలు చేమార్చడానికి తనకు చెందిన 681 సరని సొంతం పట్టా స్థలంలో అధికారులు సీసీ రోడ్డు వేయించారని వైఎస్సాని కాన్సిలర్.సుధాకరరెడ్డి, వైసీపీ మాజీ కన్వీరర్ శ్రీకాంత్ రెడ్డి , వైసీపీ నాయకులు రాజశేఖరరెడ్డిలు ఆరోపించారు. పట్టణంలోని సర్వేనెంబర్ 681లో సర్వే నంబర్ లో గల వైసీపీ నాయకుల స్థలంలో నిబంధనలు ఉల్లంఘించి సీసీ రోడ్డు వేయించడం పట్ల వారు. తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుధాకర్ రెడ్డి స్వగృహంలో మంగళవారం విలేఖర సమావేశం నిర్వహించారు. 2021లో తాము 15 సెంట్లస్థలం కొన్నామని, అయితే. తాము స్థలం ఆక్రమించుకున్నట్లు మంగాపురంకు చెందిన ఓ వ్యక్తి హైకోర్టుకు వెళ్లగా తాము 2022 లో హైకోర్టును ఆశ్రయించామన్నారు. స్పందించిన హైకోర్టు భూమిని సర్వే చేసి ప్రభుత్వభూమి అయితే ప్రజా ప్రయోజనాలకు వాడుకోమని. పట్టా భూమి అయితే వారి నుంచి కొనుగోలు చేసుకోవాలని అవేశించిందన్నారు. దీంతో 2024 ఆగస్ట్ నెల లో సర్వేచేసి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టాభూమిగా అధికారికంగా నిర్ధారించారన్నారు. అయితే ప్రజలకు ఇబ్బంది లేకుండా తమ స్థలానికి. పడమటివైపు 20 అడుగులు రోడ్డు నిర్మించామన్నారు. అయితే కొందరు వ్యక్తులు, దురుద్దేశ పూర్వకంగా ప్రస్తుతం పిర్యాదు చేయగా అధికారులు అఘామేమాల మీద. సర్వేచేసి తమ భూమిలో రోడ్డు వుందని తేల్చి సీసీ రోడ్డు వేయించడం, చాలా బాధాకరమన్నారు. అధికారులు వ్యవహార శైలిపై అనుమానాలు వున్నాయన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు పట్టణంలో ఎప్పుడు జరగలేదని, తమను ఇబ్బందుల పాలు చేయడానికి అధికారులు ఇలా చేస్తున్నారని,అయితే దీనిపై అధికారుల మీద, హైకోర్టును ధిక్కరించినందువలన తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రస్తుతం తనకు ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా న్యాయస్థానంలో మాకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు.





సూర్య
బుధవారం 09 జనవరి, 2025

## సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతిపై...
# రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దిగ్భ్రాంతి



**అనంతపురం :** అనంతపురం జిల్లా తొలి తరం మీడియా జర్నలిస్టు, జర్నలిజానికి జీవితాన్ని అంకితం చేసిన దేవప్రసాద్ మరణం తీరని లోటు అని రాష్ట్ర ఆర్థిక %ఊ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తెలిపారు. దేవప్రసాద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమాజం నికార్సైన జర్నలిస్టును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు మీడియా సంస్థల్లో 30 ఏళ్ళు జర్నలిస్టుగా ఆయన పని చేశారని తెలిపారు. ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని... ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

# సమీక్షా సమావేశం

రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న 6మండలాల పరిధిలోని విద్యాశాఖ అంశాలపై, అనంతపురం మరియు శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్రశిక్ష




ఏపీసీ, సమగ్రశిక్ష ఇంజనీరింగ్ విభాగం, రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల ఎం.ఈ.ఓ లతో, అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం నిర్వహించిన రాప్తాడు శాసనసభ సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ గారు.. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించడం, నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం, ఇంకనూ అవసరమైన పనులను గుర్తించి నివేదికలు ఇవ్వడం తదితర అంశాలపై సమీక్షించిన రాప్తాడు శాసనసభ సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ గారు..

# హీరోయిన్ జెత్వానీ కేసు...
# ఐపీఎస్ లకు ఏపీ హైకోర్టు బెయిల్



ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఐపీఎస్ లకు భారీ ఊరట షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, గున్నీలకు ఊరట ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న



ఐపీఎస్ అధికారులకు ఏపీ హైకోర్టు భారీ ఊరటను కల్పించింది. ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా తాతా, విశాల్ గున్నీలతో పాటు ఇబ్రహీంపట్నం మాజీ సీఐ సత్యనారాయణ, అడ్వొకేట్ వెంకటేశ్వర్లుకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు ఈ ముగ్గురు ఐపీఎస్ లను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

## 7 వ రోజు కొనసాగిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల
# దేహధారుడ్య పరీక్షలు







జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో 7 వ రోజైన మంగళవారం ఉదయమే ప్రారంభమైన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా కొనసాగేలా చర్యలు ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుడ్య పరీక్షల నిర్వహణ ఎత్తు, ఛాతి కొలతలు అనంతరం 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలలో పాల్గొన్న పురుష అభ్యర్థులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని... మెరిట్ ఆధారంగానే ఈ ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులకు తెలియజేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఈనెల 16 వ తేదీన షెడ్యూల్ ప్రకారమే కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు జరుగుతాయని... 8,9,10 తేదీలలో జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు ఈనెల 17,18 మరియు 20 తేదీలలో నిర్వహిస్తామన్నారు. అప్పీలు అభ్యర్థులు ఈనెల 21 న హాజరు కావాలన్నారు.

# బియ్యం 311 టన్నులు సీజ్...

## మండల తాసిల్దార్ అజయ్ బాబు

**గోపాలపురం జనవరి 07 సూర్య న్యూస్:** మాతంగమ్మ తల్లి రైస్ మిల్లు లో పిడిఎస్ రైస్ తనిఖీల్లో భాగంగా రైస్ మిల్లు యాజమాన్యంపై 6 ఏ కేసులు నమోదు చేసినట్లు మండల తాసిల్దార్ కే అజయ్ బాబు తెలిపారు. మంగళవారం తాసిల్దార్ అజయ్ బాబు మాట్లాడుతూ మాతంగమ్మ తల్లి రైస్ మిల్లులో పిడిఎస్ రైసు అక్రమ నిల్వలు ఉన్నట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించగా రైస్ మిల్లులో ప్లాస్టిక్ బత్తాలు 40, రెండు టన్నుల 133 కేజీల బియ్యాన్ని, లారీలో లోడై అక్రమ పిడిఎస్ బియ్యం, 580 బస్తాలు, 29 క్వింటాలు బియ్యాన్ని మొత్తం 31 టన్నుల బియ్యాన్ని సీజ్ చేసి, ఆ బియ్యాన్ని చిట్యాల శివారులో గల శ్రీనివాస ట్రేడర్స్ రైస్ మిల్లులో భద్రపరిచినట్లు తెలిపారు. శ్రీ మాతంగమ్మ తల్లి యజమాన్యంపై గోపాలపురం పోలీస్ స్టేషన్ లోకేసు నమోదు చేసినట్లు మండల తాసిల్దార్ అజయ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఓ టి దివాకర్ పాల్గొన్నారు.



## యువత జూద క్రీడలు వంటి
# చెడు వ్యసనాలకు లోను కావద్దు

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్








**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 07సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారము, సంక్రాంతి పండుగ సందర్భంగా యువత జూద క్రీడల వైపు మొగ్గు చూపకుండా, సాంప్రదాయ క్రీడలలో పాల్గొనే లా తూర్పుగోదావరి జిల్లా పోలీసువారి ఆధ్వర్యంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో యువతకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా యువత జూద క్రీడలకు దూరంగా ఉండాలి అని, జూద క్రీడల్లో పాల్గొంటే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, ఈ క్రిమినల్ కేసులలో యువత చిక్కుకుంటే వారికి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని సంక్రాంతి పండగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలకు మొగ్గు చూపాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ గడుపుకోవాలని, సమాజంలో మంచి పేరు సంపాదించుకొని ఉన్నత స్థానంలో ఉండాలని హితవు పలికినారు.

## ప్రమాదవశాత్తు జరిగిన
# సంఘటనలో వ్యక్తి మృతి

**గోపాలపురం జనవరి 07 సూర్య న్యూస్ :** మండలంలో గోపవరం లో ప్రమాదవుశాత్తు జరిగిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.మంగళవారం మండలంలోని గోపవరం గ్రామంలో మొక్క జొన్నలు ఆడే మెషిన్ ని పొట్ర లక్ష్మణరావు (45) బుజం మీద పెట్టుకొని తీసుకుని వెళుతుండగా ప్రమాదవుశాత్తు కాలు జారీ రోడ్ మీద మొక్క జొన్నలు ఆడే మెషిన్ తీసుకుని వెళుతుండగా పడిపోగా పొట్ర లక్ష్మణరావు బుజం మీద ఉన్న మొక్కజొన్నలు ఆడే మెషిన్ అతని తల మీద పడి బలమైన గాయం కావడంతో మృతి చెందినట్లు, మృతునికి ఒక ఆడ, మగ పిల్లలు సంతానం అని తెలిపారు. మృతుని భార్య పొట్ర మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు.

## ప్రజా సమస్యలపై సూర్య వెలుగు దినపత్రిక
# అభినందనీయం

**సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కోనసీమ /ఆత్రేయపురం బ్యూరో జనవరి 07 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు ఉపయోగపడే విధంగా మంచి వార్త కథనాలు ప్రచురిస్తున్న సూర్య వెలుగు దినపత్రిక అభినందనీయమని, కొత్త సంవత్సరం 2025 మరింత అభివృద్ధి చెందాలని



మనస్పూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సూర్య వెలుగు క్యాలెండర్ ను నియోజకవర్గ నాయకులు అధికారులు ఆవిష్కరించారు. ముఖ్యంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు క్యాలెండర్ ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నీటి ప్రాజెక్టు కరుటూరి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గబ్బర్ సింగ్ వెంకటరాజు, మండల తహసిల్దార్ టి రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట రామన్, వాడపల్లి వెంకటేశ్వర స్వామి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్, ఆత్రేయపురం మండల ఎస్సై రాము, సూర్య వెలుగు క్యాలెండర్ దినపత్రిక కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల సమస్యను ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మంచి సమాజం కోసం కృషి చేసే విధంగా మంచి వార్తలు ప్రచురించాలని కోరారు.

## పారుమంచాలలో ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

## శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

**జూపాడుబంగ్లా జనవరి 07సూర్య న్యూస్** శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి అని, మానవీయ విలువలకు పట్టం కట్టిన శ్రీమద్రామాయణం యావత్ సృష్టి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన శ్రీమద్రామాయణం – మానవీయవిలువలు అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు పాల రాముడు, పి. శివారెడ్డి, పి.లోకేశ్వర రెడ్డి, కె.జనార్ధన రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, పాపయ్యాచారి, సి.చెన్నప్ప ఎస్.వెంకటస్వామి, వి.హరి, నాయుడు, సి.వెంకట రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

